నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 08, జనవరి 2026 16 పేజీలు





2లో...

## ట్యాబ్ ఎంట్రీ వివరాలను తక్షణమే పూర్తి చేయాలి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



## కృష్ణా, గోదావరి జలాలలో తెలంగాణ...
# నీటి హక్కుల సాధన లక్ష్యం

- డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఆర్ !! బి గెస్ట్ హౌజ్,ఇరిగేషన్ కార్యాలయాల పనులను పరిశీలన
- 1.71 కోట్ల రూపాయల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణి
- 2160 ఇండ్లకు 8 నుండి దరఖాస్తులు స్వీకరణ
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి చెక్కులు అందజేత**

తదుపరి హుజూర్నగర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద హుజూర్ గర్ నియోజకవర్గంలోని హుజూర్నగర్,మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంప ల్లి,పాలకీడు నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల్లో 1.71 కోట్ల రూపాయలు విలువ చేసే షాదీ ముబారక్,కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు

2 లో..

కృష్ణ,గోదావరి జలాలలో తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులు సుప్రీం కోర్ట్, కేంద్ర జల సంఘం, కేంద్ర ప్రభుత్వం వద్ద బలమైన వాదనలు వినిపించి సాధిస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్నగర్ పట్టణంలోని రామ స్వామి గుట్ట వద్ద అడ్వాన్స్ టెక్నా లజీ సెంటర్ వద్ద బుధవా రం మంత్రి మీడియా ప్రతిని ధులతో మాట్లాడారు అనంతరం హుజూ ర్నగర్ పట్టణంలో రూ. 4.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళా శాల, రూ. 7.5 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళా శాల కొత్త భవన నిర్మాణా లను,రూ. 8 కోట్లతో నిర్మిస్తున్న ఆర్!!బి గెస్ట్ హౌస్ కమ్ షాపింగ్ కాంప్లెక్స్, రూ. 7 కోట్లతో చేపట్టిన నీటిపారుదల శాఖ కార్యాలయ పనులను పరిశీలించి అర్ధ శతాబ్దానికి పైగా సేవలు అందించేలా ప్రభుత్వ కార్యాలయాలు నాణ్యతతో నిర్మించాలని ఎలివేషన్ అద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు.

హుజూర్ నగర్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త:



# ఎన్నికల నిర్వహణకు.. పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని**



2 లో..

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

రాబోయే మున్సిపల్ ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటరు

- ఒకే చెట్టుకు ఇలా.. ఎలా...?
- గరిడేపల్లిలో మామిడి చెట్టుకు వింత పరిస్థితి
- కాయలు పండి రాలిపోతున్న వైనం
- హార్మోన్స్ సమతుల్యత లోపం కారణం కావచ్చు శాస్త్రవేత్త సిహెచ్ నరేష్



2 లో..

# ఒక కొమ్మకు కాయలు.. మరో కొమ్మకు నిండుగా పూత

**గరిడేపల్లి, జనవరి 7, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఒక రైతు పొలంలో ఉన్న మామిడి చెట్టుకు వింత పరిస్థితి ఎదురయింది. చెట్టుకు ఒకవైపుకు నిండుగా కాయలు కాయగా, మరోవైపుకు నిండుగా పూత పూసింది. ఒక చెట్టుకు ఒకే సమయంలో ఒకవైపు కాయలు కాయటం, మరోవైపు పూత పూయటం అనేది విచిత్రంగా ఉంది. సంబంధిత పొలం యజమాని మోదాల గంగయ్య, రామకృష్ణలు మాట్లాడుతూ 8 సంవత్సరాల క్రితం మామిడి మొక్కను నాటగా పెరిగి పెద్దయిందని తెలిపారు.

## కృష్ణ,గోదావరి జలాలలో తెలంగాణ నీటి హక్కుల సాధన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రామ స్వామి గుట్ట వద్ద నిర్మించిన నిర్మిస్తున్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు కొరకు ఈ నెల 8 (గురువారం) నుండి పది రోజులు పాటు దరఖాస్తుల స్వీకరణ కార్య క్రమం ప్రారంభమవుతుం దని తదుపరి అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి అర్హులను గుర్తించి ఫిబ్రవరి నెలలో లబ్ధిదారులకు కేటాయించడం జరుగు తుందని అన్నారు.15 ఏళ్ల శ్రమకు ఫలితం ఇందిరమ్మ ఇండ్ల కేటా యింపు త్వరలో దక్కబో తుందని తెలిపారు.అద్దె ఇంట్లో ఉంటున్న, స్థలం ఉన్నా లేకపోయినా, ఇల్లు లేని అర్హులందరికీ సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు ఎవరికీ ఒక్క పైసా ఇవ్వ కుండా ఉచితంగా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. హుజూర్నగర్ పట్టణంలో 28 కోట్ల రూపాయలతో రింగ్ రోడ్డు నిర్మించామని, కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ జూని యర్ కళాశాల డిగ్రీ కళాశాల లు నిర్మాణంలో ఉన్నాయని జూన్ నాటికి వాటి పనులు పూర్తయి అందుబాటులోకి వస్తా యన్నారు, ప్రభుత్వ హాస్పిటల్ లో నూతన ఓపి బిల్డింగ్, సిటీ స్కాన్,డయా లసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంకులను నిర్మించానని, జాబ్ మేళా ద్వారా హైదరాబాద్ నుండి 270 కంపెనీలు నియోజకవ ర్గ కేంద్రానికి తీసుకువచ్చి యువతకు 4500 ఉద్యోగా లు వచ్చేలా కృషిచేశానని, 40 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, 6 కోట్లతో ఐ టి ఐ కళాశాల నిర్మాణం తో పాటు హుజూర్నగర్ నియోజక వర్గంలో విద్యా,వైద్య, రహదారులు, విద్యుత్, పేదలకు ఇండ్లు నిర్మించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్ద డమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆర్డీవో శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామ య్య, ఇరిగేషన్ ఈ ఈ నాగభూ షణం, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి డిఈ రమేష్, తహసిల్దా రు లు, ఎంపీడీవోలు, సర్పంచులు, పాల్గొన్నారు

## ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

జాబితాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల నిర్వాహణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల అధికారుల విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు వంటి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఫోటో ఓటరు జాబితాల సవరణ, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రచురణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హత గల ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా పర్యవేక్షించాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వాహణకు సంబంధించి సంసిద్ధత, వార్డు వారీ ఓటరు జాబితాల ఖచ్చితత్వం, పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బంది నియామకం, లాజిస్టిక్స్, భద్రతా చర్యలు , ఎన్నికల ప్రవర్తన నియమావళిని తుచ్చ తప్పకుండా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక కొమ్మకు కాయలు.. మరో కొమ్మకు నిండుగా పూత

(మొదటి పేజీ తరువాయి..)

చెట్టు పెరిగిన అనంతరం కొన్ని సంవత్సరాలుగా కాయలు కాయటం అమ్ముకోవటం జరిగిందని తెలిపారు. ప్రతి ఏడాది ఉగాది పండుగ అనంతరం ఏప్రిల్ మాసం, నిండు వేసవికాలం సమయంలో మామిడికాయలు కాసేవని, అనంతరం చెట్టుపై పండేవని తెలిపారు. ఉగాది పండుగకు ముందు సమయంలో మామిడి చెట్టుకు నిండుగా పూత పూసేదని, ఏప్రిల్, మే నెలలో కాయలు కాసి పంట దిగుబడి వచ్చేదని తెలిపారు. ఈ ఏడాది జనవరి నెలలోనే చెట్టుకు ఒకవైపు పూర్తిగా మామిడికాయలు కాయటం, కొన్ని ఇటీవల చెట్టు పైనే పండి రాలిపోవడం జరుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో చెట్టుకు మరోవైపు విపరీతంగా పూత పూసిందని కాయలు మాత్రం లేవని తెలిపారు. చెట్టు పరిస్థితి చూసి ఇదేమిటి ఒకవైపు కాయలు కాస్తుండగా, మరోవైపు పూత పోయడంతో విచిత్రంగా అనిపించిందని సంబంధిత రైతు తెలిపారు. చెట్టు పెద్దదైన సమయం నుంచి ఇంతవరకు ఎప్పుడూ ఇటువంటి పరిస్థితి ఎదురు కాలేదని రైతు తెలిపారు. పొలంలో ఉన్న మామిడి చెట్టు పరిస్థితి ఇలా ఉండటంతో ఈ విషయాన్ని సంబంధిత రైతు ప్రభాతవార్తతో పంచుకున్నారు.

**హార్టికల్చర్ శాస్త్రవేత్త వివరణ :**

మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో ఉన్న హార్టికల్చర్ శాస్త్రవేత్త సిహెచ్ నరేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడంతో ఆయన మాట్లాడుతూ మామిడి చెట్టుకు ఇటువంటి సంఘటన సూర్యాపేట జిల్లాలో ఇంతవరకు కనిపించలేదని తెలిపారు. అయితే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకున్నట్లు యూనివర్సిటీ శాస్త్రవేత్తల ద్వారా తెలిసిందన్నారు. ప్రధానంగా పూత పూసిన నాలుగు నెలల కాలంలో కాయలు కాస్తాయని ఆయన తెలిపారు. నీరు ఒకవైపు ఎక్కువగా పెట్టి మరో వైపు తక్కువగా పెట్టిన సమయంలో కూడా ఇలాంటి సంఘటన చోటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇది కాక చెట్టుకు హార్మోన్స్ సమతుల్యత లోపం కారణంగా కూడా ఇలాంటి సంఘటన చోటుచేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏదేమైనా ఈ ప్రాంతంలో ఇలాంటి సంఘటన మొదటిసారిగా తమ దృష్టికి వచ్చిందని చెట్టును పరిశీలించి కారణాలను తెలుసుకుని ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు.




## రైతు మేళాలో జిల్లా రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతుల అభివృద్ధి లక్ష్యంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాజమాన్య నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతు మేళా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రైతు మేళా జనవరి 9 న అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే ఆధునిక వ్యవసాయ యంత్రాలు, వివిధ పంటల్లో మెరుగైన సాగు పద్ధతులు, సహజ వ్యవసాయం, శాస్త్రీయ పద్ధతులతో ముఖ్మిముడి సాగు వంటి అంశాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను స్వీకరించి, ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఈ రైతు మేళా ద్వారా రైతులకు అవసరమైన సమగ్ర సమాచారం ఒకే వేదికపై అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కావున జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతు మేళాలో రైతులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులుపెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

## జనవరి 18న ఖమ్మం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 7:**



ఈనెల జనవరి18న ఖమ్మం పట్టణంలో నిర్వహించ తలపెట్టిన సిపిఐ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. బుధవారం జూలూరుపాడు మండల కేంద్రానికి చేరుకున్న సిపిఐ ప్రచార జాతకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుండటంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. దేశాన్ని దోచుకుంటున్న ఆదానీ, అంబానీలతో పాటు కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను సమీకరించి పోరాటాల్లో సిపిఐ పార్టీ అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో 5 లక్షల మందితో జరిగే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు, సారెడ్డి పుల్లారెడ్డి, రేసు ఎల్లయ్య, మున్నా లక్ష్మి కుమారి, వేల్పుల మల్లికార్జున్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాబ్ ఎంట్రీ వివరాలను తక్షణమే పూర్తి చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకున్న రైతుల వివరాలను ట్యాబ్ ఎంట్రీ లో తక్షణమే నమోదు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యానికి వెంటనే ఓపి ఎమ్మెస్ వ్యవస్థలో ట్యాబ్ ఎంట్రీ చేయించి, సంబంధిత మిల్లర్ అక్‌నాలెడ్జ్‌మెంట్ పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందువల్ల రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన జరగనున్నాయని తెలిపారు. అలాగే ధాన్యం, గన్ని సంచుల రీకన్సిలేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా రబీ 2024-25 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీ విషయంలో రోజువారీ టార్గెట్లు నిర్ణయించుకుని, మిల్లుల నుంచి ఫిబ్రవరి 28 లోగా సిఎంఆర్ పూర్తిస్థాయిలో పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే రబీ (యాసంగి) పంటకాలంలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీ భాస్కర్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీ నాగిరెడ్డి, సివిల్ సప్లై అధికారులు రోజారాణి, సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణతో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలికి గ్యాస్ పొయ్యి, సిలిండర్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు

### సేవా కార్యక్రమంతో మానవత్వం చాటిన కాంగ్రెస్ పార్టీ

**చిట్యాల రూరల్, జనవరి 07, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన పల్లపు అనూష గత కొంత కాలంగా కట్టెల పొయ్యిపై వంట చేసుకుంటూ ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కొనుగోలు చేసిన గ్యాస్ పొయ్యి, సిలిండర్‌ను బుధవారం చిట్యాల మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్రా వినోద్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా నర్రా వినోద మోహన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎవరూ ఇబ్బందులు పడకూడదన్నదే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశ్యమని తెలిపారు. ముఖ్యంగా దివ్యాంగులు, పేదలు, నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గ్యాస్ పొయ్యి, సిలిండర్ అందడంతో దివ్యాంగురాలు అనూష ఆనందం వ్యక్తం చేస్తూ, తన సమస్యను గుర్తించి సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి మానవీయ కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత శ్రీను, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జాల యాదగిరి, వార్డు సభ్యురాలు సిర్పంగి లక్ష్మమ్మ, నర్రా రాములమ్మ, దామనూరు పృథ్వీ, పల్లపు ఇదయ్య, భీమయ్య, ముత్యం శెట్టి, బూరుగు రవి, మేడి వీరస్వామి, ఒర్సు శ్రీధర్, సుక్క రాజ్ కుమార్, బెల్లపు రమేష్, నూనె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాల పరిరక్షణకే నో హెల్మెట్ నో పెట్రోల్

### కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్



**కట్టంగూర్, జనవరి 7, ప్రభాతవార్త,** ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డ వారి ప్రాణాలను పరి రక్షించేందుకే జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ వినూత్నంగా నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దీనిని ప్రతి వాహన దారుడు పాటించి సురక్షితంగా ఉండాలని కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ పిలుపు నిచ్చారు. ఈరోజు నుండి జిల్లాలో ఈ కార్యక్రమ ప్రారంభాన్ని పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని పలు పెట్రోల్ బంకుల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ ప్రాధాన్య అంశాలను ఎస్సై వివరించారు. పెట్రోల్ బంక్ సిబ్బందికి కూడా హెల్మెట్ లేకుండా వచ్చే వారికి కచ్చితంగా పెట్రోలు పోయావద్దని ఆదేశించారు. ఒకవేళ వాహనదారులు ఎవరైనా హెల్మెట్ లేకుండా వచ్చి పెట్రోల్ కోసం సిబ్బందిపై ఒత్తిడి తెస్తే సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. విలువైన మనిషి ప్రాణాలను ప్రమాదాల బారిన పడకుండా నివారించేం దుకు ప్రతి ఏటా జనవరిలో రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుంద న్నారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మన అందరి ప్రాణాల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి ద్విచక్ర వాహనదారుడు సహకరించి ప్రమాదరహిత జిల్లాగా నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బండారు సతీష్, శీను, మధుసూదన్ రెడ్డి, విజయ్, కోటి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాస్

**కట్టంగూర్, జనవరి 7, ప్రభాతవార్త,** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాస్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హంగర్ సర్వీస్ వీక్ లో భాగంగా బుధవారం న్యూట్రీషియన్ ఆహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ లయన్ బుడిగె శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పాలు, పండ్లు కూరగాయలు, గుడ్లు నిత్యం తీసుకోవడంతో పాటు మంచినీరు సరిపడా తాగాలని సూచించారు. మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవాలన్నారు. తీసుకున్న ఆహారం శక్తిని ఇవ్వడంతో పాటు బుద్ధిని పెంచి రోగాల బారి నుంచి కాపాడుతుంద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ ఎర్ర శంబులింగారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు గౌడ్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు కడవేరు మల్లికార్జున్, మంగదుడ్ల శ్రీనివాస్, బొడ్డుపల్లి వెంకన్న, రాపోలు వెంకటేశ్వర్లు, శ్రీపాద రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.




# గోలి రామలింగయ్య మరణం గ్రామ ప్రజలకు తీరని లోటు...

### మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ....

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 07** చెరువుగట్టు గ్రామానికి చెందిన గోలి రామలింగయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి



నివాళులర్పించిన చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండదండగా ఉంటామని గోలి రామలింగయ్య. లేని లోటు కుటుంబానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు,గతంలో తమతో ఉన్నటువంటి అనుబంధాన్ని గుర్తు చేస్తూ గతంలో కూడా అనారోగ్యంగా ఉన్నప్పుడు అన్ని విధాలు అండగా ఉన్నామని,కుటుంబ సభ్యులతో తెలిపారు. ఆయన వెంట చొల్లేటి జ్ఞానేశ్వరి చారి వార్డు సభ్యులు కడగంచి శంకర్ చీర రమేష్ కొమ్ము అశోక్. గండ్ర మల్ల ఎల్లయ్య గారు దొడ్డి శీను కూకుట్ల అనిల్ చీర శంకర్ దయ్యాల శంకర్ దయ్యలా స్వామి కోడూరు శివ ఉన్నారు చెరువుగట్టు గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# రాము లింగయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

### నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 07

చెరువుగట్టు గ్రామానికి చెందిన గోలి రామలింగయ్య అనారోగ్య కారణంగా మరణించడం జరిగినది. రామలింగయ్య, పార్థివ దేహానికి పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సాయం అందజేశారు, చెరువుగట్టు మాజీ ఎంపీటీసీ దేవస్థాన మాజీ చైర్మన్ శ్రీ మేకల రాజిరెడ్డి, వీరితోపాటు కమ్మంపాటి వెంకటయ్య గౌడ్, గుంటి నరేష్, బాలం బిక్షం, చీర మల్లేష్, దాసోజు హరిశంకర్ హరీష్, గౌరీదేవి నరసింహా,మేక అశోక్, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం.. వ్యక్తి మృతి

**చిట్యాల రూరల్, జనవరి 07, ప్రభాతవార్త :**



ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రేపోణి గ్రామానికి చెందిన పగిండ్ల ఉప్పలయ్య (50) ద్విచక్ర వాహనంపై హైదరాబాద్‌కు వెళ్తున్నాడు. ఈక్రమంలో చిట్యాల మండలం గుండ్రాంపల్లి శివారులోని భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా రాగానే ఆయన నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన సూచిక బోర్డుతో పాటు చెట్టును వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఉప్పలయ్య తలకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు, ప్రయాణికులు చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎల్.బి.నగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి ఉప్పలయ్య అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈఘటనపై మృతుడి కుమారుడు పగిండ్ల శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**మిర్యాలగూడ, జనవరి 7 ప్రభాతవార్త**



పట్టణంలోని రాంనగర్ కాలనీ లో బుధవారం వివాహిత మహిళ ఆత్మహత్య చేసుకుంది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రెడ్డపాక నాగమణి (35) కి రెడ్డపాక జగదీష్ తో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి సంవత్సరంన్నర వయసు కలిగిన కుమారుడు ఉన్నాడు. కాగా ఉదయం బాత్రూం కి వెళ్లిన నాగమణి తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన భర్త డోర్ పగలగొట్టి చూడగా షవర్ కు చున్నీతో ఉరేసుకుని ఉంది. భర్త ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి సీఐ నాగభూషణం చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సిస్టర్ బాల

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 07** పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ చక్కని విద్య నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు నిరంతరం కృషి చేస్తున్న సిస్టర్ బాల మున్ముందు వారి అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సెయింట్ మేరీ స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కోరుకున్నారు. స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ బాల పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఆమెకు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనునిత్యం విద్యార్థుల అభివృద్ధికి పాటుపడే ఆమె భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలను చేపడుతూ ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

**భూమి పత్రాలు పోయినవి**

నేను అనగా కొండ నీరజ భర్త కొండ జయప్రకాష్, నా భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు 7603/2019, 7604/ 2019, 7606/2019 పత్రాలు 10.12.2025న హైదరాబాద్ నుండి నల్లగొండ వెళుతున్న సమయంలో నార్కట్పల్లి బస్ డిపోలో పోయినవి.ఎవరైనా దొరికినచో దయచేసి కింద ఇవ్వబడిన నంబర్‌కు సమాచారం ఇవ్వగలరు. సమాచారం అందించిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.సంప్రదించవలసిన వారు: కొండ నీరజ భర్త కొండ జయప్రకాష్ ఫోన్ నంబర్: 900096421ప్రాంతం: ప్లాట్ నెం. 291, బి.యన్.రెడ్డి కాలనీ, వనస్థలి పురం, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా

## ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేయాలి

**త్రిపురారం,జనవరి 7. ప్రభాతవార్త:.**

ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడంతోపాటు పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను వినియోగించుకొని వారికి నాణ్యమైన, మెరుగైన విద్యనందించి పాఠశాలల పటిష్టతకు కృషి చేయాలని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రఉపాధ్యాయ సంఘం ( ఎస్ టి యు టి ఎస్ ) కాలమానిని, డైనం ది ని2026 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘం ఐక్యతతో పనిచేసి తమ హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించి వాటిని



సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, సంఘం అధ్యక్ష కార్యదర్శులు కడారి శీను, ఆర్. బాలు మహేంద్ర, ఉపాధ్యాయ బృందం సత్యనారాయణ సైదయ్య మాలోతు దశరథ్ నాయక్, విజయలక్ష్మి ్మ, నీలిమ,విజయ త దితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరిస్తేనే పెట్రోల్: ఎస్సై సాయి ప్రశాంత్

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 7:**

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ ఆదేశాల మేరకు బైక్ వాహనదారులంతా హెల్మెట్ ధరించి తమ వాహనాలకు పెట్రోల్ ను పోయించుకోవాలని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ సూచించారు. బుధవారం హాలియాలోని పలు పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తరచూ రోడ్డు ప్రమాదాలకు బైక్ వాహనదారులు గురవుతూ హెల్మెట్ లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని దీని దృష్ట్యా బంకు యజమాన్యాలు సహకరించి హెల్మెట్ ధరించిన వారికి మాత్రమే పెట్రోల్ పోయాలని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా నో హెల్మెట్ నో పెట్రోల్ అనే పోస్టర్లను పలుచోట్ల అతికించి



సోషల్ మీడియా ద్వారా కూడా ప్రచారం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, బంక్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గులు సంప్రదాయానికి ప్రతీక

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 7:**

ముగ్గులు సంప్రదాయానికి ప్రతిక అని మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు దోహదపడతాయని హాలియా సీఐ సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం శ్రీ లక్ష్మీ ్మ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల బహుమతి ప్రదానోత్స వ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి ముగ్గులు సంప్రదాయానికి ప్రతిక అని ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మహిళలు ఉత్సాహంగా పోటీలలో పాల్గొనడం సంతోషకరమన్నారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి జి. వాసవి 6,116, రెండో బహుమతి టీ.గాయత్రి 5,116 మూడోవ బహుమతి జి.భవాని 4,116, నాలుగో బహుమతి ఆర్.జనని 3,116, ఐదవ బహుమతి జే. నాగలక్ష్మి ్మ 2,116లను



గెలుచుకోగా వారికి బహుమతి ప్రధానోత్సవం చేసి అభినందించారు. కార్యక్రమంలో కొండూరు శోభన్ బాబు, చిట్టిపోలు రంజిత్, బచ్చు సతీష్, సముద్రాల అరవింద్, నోముల నరేష్, కొత్త మాసు శీను, లింగయ్య, బచ్చు వెంకన్న, కర్నాటి గురునాథ్, పగిడిమర్రి వెంకటేష్, పోట్టుముత్తు వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజానికి ఉద్యమించాలి

**.తుంగతుర్తి . జనవరి 7. ప్రభాతవార్త**

సమాజానికి యువత ఉద్యమించాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీలో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు కోర్టు నుండి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జడ్జి ఎండి గౌస్ బాష మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. యువత డ్రగ్స్ తో పాటు గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు నమస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని పేరొన్నారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీసుల సహకారం



ఎల్లప్పుడూ ఉండాలన్నారు. మత్తు పదార్థాలు సేవించిన వారి వివరాలు తెలిస్తే 1908 సమాచారం అందించాలని, సైబర్ నేరాలు అరికట్టేందుకు (1930) సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు,ఎక్సైజ్ సీఐ రజిత, ఎస్సై క్రాంతి కుమార్, ఎక్సైజ్ సీఐ రజిత. ఎక్సైజ్ ఎస్సైలు, మూర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్, న్యాయవాదులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌కు వ్యతిరేకంగా గ్రామస్తుల ఆందోళన

**మోతె, జనవరి 7 ప్రభాతవార్త.**

.మండలంలోని మామిల్లగూడెం గ్రామంలోని నివాస ప్రాంతాల మధ్యగా 11 కెవి సామర్థ్యం గల విద్యుత్ లైన్ వేయవద్దంటూ బుధవారం గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ అండ్ బేవరేజ్ యూనిట్‌కు విద్యుత్ సరఫరా కోసం ప్రతిపాదించిన 11 కెవి సామర్థ్యం గల విద్యుత్ లైన్‌ను గ్రామాల మీదుగా ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాల ముప్పు పొంచి ఉందని, ముఖ్యంగా నివాస గృహాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన సంబంధిత అధికారులను గ్రామస్తులు కలిసి తమ అభ్యంతరాలను తెలియజేశారు.ప్రతిపాదిత విద్యుత్ లైన్‌ను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ఏర్పాటు చేయాలని, గ్రామాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.



## కుక్కల దాడిలో 13 గొర్రె పిల్లలు మృత్యువాత

**హాలియా, ప్రభాతవార్త జనవరి7**



కుక్కల దాడిలో 13 గొర్రె పిల్లలు మృత్యువాత పడిన ఘటన అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆవుల సైదులు అనే రైతుకు చెందిన గొర్రెలు ఇంటి ఆవరణలో ఉండగా సమీపంలో ఉన్న కుక్కలు గొర్రెల దొడ్డిలోకి జొరబడి పలు గొర్రెలపై దాడి చేశాయి.ఈ దాడిలో ఈ దాడిలో 13 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా పలు గోర్లు తీవ్ర గాయాల పాలయ్యాయి. గాయాల పాలైన గొర్రెలకు చికిత్స అందించేందుకు పశు వైద్యులకు సమాచారం ఇచ్చారు.గొర్ల మృతితో రైతు సైదులు కు సుమారు రూ.2 లక్షల పైగా నష్టం వాటిలినట్లు సమాచారం.




## జిల్లా స్థాయి క్రీడల కరపత్రం ఆవిష్కరణ

**త్రిపురారం, జనవరి 7. ప్రభాతవార్త:.**



సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలో ఈ నెల 9 నుండి 12 వరకు నిర్వహించిన జిల్లా స్థాయి గ్రామీణ క్రికెట్, పాటలు ముగ్గుల పోటీల కరపత్రాన్ని బుధవారం పాక్స్ మాజీ చైర్మన్ అనుముల నర్సి రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి నరేష్ ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, సీనియర్ పాత్రికేయులు, అధ్యాపకులు దివంగత చల్లా బట్ల వెంకటరామిరెడ్డి జ్ఞాపకార్థం మండల కేంద్రంలో పలు అంశాలలో నిర్వహించే పోటీలలో ఔత్సాయికులు పాల్గొనాలన్నారు. ముగ్గుల పోటీలు కేవలం మండల కేంద్రంలోని మహిళలకు మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, పడిశల శేఖర్, గుండెబోయిన వేణు, మల్లయ్య, శివయ్య, పోలగాని సైదులు తదితరులున్నారు.

## బుద్ధ వనం సందర్శించిన జెన్కో డైరెక్టర్

**హాలియా (నాగార్జునసాగర్,) ప్రభాతవా జనవరి, 7:**



నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం నాడు తెలంగాణ జెన్కో హెచ్ ఆర్ డైరెక్టర్ ఎస్ యు కుమార్ రాజు జెన్కో ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనం లోని పలు విభాగాలను సందర్శించారు. వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం బ్రోచర్లతో, బుద్ధవనం కండువాలతో సత్కరించారు. అనంతరం వీరు మహాస్తుపం సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలియజేసే లఘు చిత్రాన్ని వీక్షి ంచారు.వీరితోపాటు జన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్, జెన్కో అధికారులు రఘురాం, వెంకట సత్య శివకుమార్ తదితరులు ఉన్నారు.

## ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరన

**గుర్రంపోడు, జనవరి 7,ప్రభాతవా జనవరి**

మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏకే ఫౌండేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన ఏకే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ క్యాలెండర్లను ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి ఫౌండేషన్ సభ్యులు పడాల శ్రీను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షి ంచారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఏకే ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తగుళ్ల వెంకటయ్య, పడాల శ్రీను, పుట్టపాక వెంకటేశ్వర్లు, పుట్టపాక నరసింహా, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం

**కొండమల్లేపల్లి, జనవరి 7, ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి మండల పరిధిలోగల కేశ్యతండా గ్రామపంచాయతీలోని జోగ్యతండాకు చెందిన రమావత్ వెంకట్ అనారోగ్యంతో మంగళవారం రోజున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జోగ్యతండ గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ తిరుపతి బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, వెంకట్ భార్య సునీతకు 10వేలరూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామావత్ బీమ్లు, బిచ్చు, పకీర, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ విద్య కోసం పోరాటం....




**కొండమల్లేపల్లి, జనవరి 7, ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి పట్టణంలోని ప్రైవేటు కళాశాల, ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ మురళి కృష్ణ, వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు సరిపడ నిధులు కేటాయించకపోవడం వలన భారత దేశంలో విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ విద్య అందించాలన్నదే ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, నిధులు కేటాయించి బాగుపరచాలని, వచ్చే బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వ పాఠశాలలకోసం అధిక నిధులు కేటాయించాలని, గురుకుల పాఠశాలలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వట్టపు శివ, జిల్లా కమిటీ సభ్యులు అన్నెపాక అనిల్, చంటి, మహేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీ గోడను పున:నిర్మించాలి

**కొండమల్లేపల్లి, జనవరి 7, ప్రభాతవార్త:**



కొండ మల్లేపల్లి మండల కేంద్రంలోని అత్యంత కీలకమైన ఎక్స్ రోడ్డు కూడలిలో నెలకొల్పిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం రక్షణ గోడను తక్షణమే పునర్నిర్మించాలని దేవరకొండ నియోజకవర్గ వివిధ దళిత, ప్రజా, సామాజిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆయా సంఘాల నాయకుల బృందం జాతీయ రహదారుల సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) డివిజనల్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నెలలో కొండ మల్లేపల్లి జంక్షన్‌వద్ద అంబేద్కర్ విగ్రహం చుట్టూ జాతీయ రహదారులసంస్థ అధికారిక మార్కింగ్ ప్రకారంగా ఉన్న ప్రహరీ గోడను తొలగించారని గుర్తు చేశారు. అయితే గోడను తొలగించి చాలాకాలం గడుస్తున్నా, అధికారులు తిరిగి నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంవల్ల విగ్రహం భద్రతలేని స్థితిలో ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ఏఐ నిబంధనల ప్రకారం గతంలో ఏ స్థలంలో అయితే రక్షణప్రహరీ గోడ ఉండేదో, అదే విధంగా పటిష్టమైన ప్రహరీగోడను అదే స్థానంలో పునర్నిర్మించాలని వారు స్పష్టం చేశారు. కేవలం గోడ నిర్మించడమే కాకుండా, విగ్రహం చుట్టూ ఉన్న పరిసరాలను సుందరీకరించాలని అధికారులను కోరారు. విగ్రహం చుట్టూ సుందరీకరణను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని గౌరవప్రదంగా తీర్చిదిద్దాలని విన్నవించారు. లక్షలాది మందికి ఆదర్శప్రాయుడైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద రక్షణ చర్యలు చేపట్టడంలో నిరక్ష్యంవహిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు, ఎంఆర్పీఎస్, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్ మండలానికి బస్సుల సంఖ్య పెంచాలని



**మర్రిగూడ /గట్టుప్పల్, జనవరి 07 ప్రభాతవా**

నూతన మండలంగా ఏర్పడిన గట్టుప్పల్‌కు తగినంత బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజూ విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు ప్రయాణానికి బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న బస్సులు ప్రయాణికుల రద్దీకి సరిపోకపోవడంతో నిలబడి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంగా మారిన గట్టుప్పల్‌కు అదనపు బస్సులు కేటాయించి, రూట్ల సంఖ్య పెంచాలని ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి



**చింతపల్లి, జనవరి 7, ప్రభాతవార్త:**

వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని వీటినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కుర్మేడు పల్లె దవాఖానను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు, మందులు, వైద్య సేవలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులను అందించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. విధుల్లో నిరక్ష్యంవహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. వంశీకృష్ణ, సూపర్వైజర్లు పద్మ, ఫార్మసిస్ట్ మాస రవి, ఎమ్‌యల్‌ఎచ్ పి. శోభ, ఏయన్‌యం మార్త, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేందర్‌ను కలిసిన బీజేపీ నాయకులు..



**చింతపల్లి, జనవరి 7, ప్రభాతవార్త:**

మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్‌ను మంగళవారం చింతపల్లి బీజేపీ నాయకులు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందచేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సముద్రాల నాగేష్ మాట్లాడుతూ చింతపల్లి మండలంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, కార్యకర్తల సమస్యలు, రాబోయే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించినట్టు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ మరింత చురుకుగా పనిచేయాలని పార్టీని గ్రామస్థాయివరకు బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని ఈటల రాజేందర్ సూచించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుకుడపు రామకృష్ణ, శివర్ల రమేష్, దావా శ్రీనివాస్, వెన్నం శేఖర్, నాళ్ళ శివకుమార్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, నల్ల సైదులు, అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య, గజ్జ అభినవ్, పున్న భీమేష్, తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ మైనార్టీ మోర్చ్ మండల అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరి

**మర్రిగూడ జనవరి 07 ప్రభాతవా**



మర్రిగూడ మండలం సరంపేట గ్రామానికి చెందిన ఎం.డి. షేక్ సయ్యద్ , బీజేపీ పార్టీ మైనార్టీ మోర్చ్ మండల అధ్యక్షుడిగా ఉన్న ఆయన, బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా షేక్ సయ్యద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని, రాజన్న నాయకత్వం, అభివృద్ధి కార్యక్రమాలపై నమ్మకంతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ఆయన చేరికతో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మర్రిగూడ మోడల్ స్కూల్లో మాక్ పార్లమెంట్



**మర్రిగూడ జనవరి 07 ప్రభాతవా**

మర్రిగూడ పట్టణంలోని మోడల్ స్కూల్లో బుధవారం మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థి రామావత్ చాతుర్య లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో విద్యార్థులు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ సభ్యులుగా పాత్రలు పోషిస్తూ పలు సమకాలీన సమస్యలపై చర్చించారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికార పార్టీ ఎంపీలు సమర్థవంతమైన సమాధానాలు ఇవ్వడం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ మాక్ పార్లమెంట్ కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్య విధానాలు, పార్లమెంటరీ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన పెంపొందిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రత్నగిరి కాలనీలో సమస్యలపై దృష్టి

**మర్రిగూడ జనవరి 07ప్రభాతవా**



శివన్నగూడ గ్రామపంచాయతీ పరిధిలోని 12వ వార్డు రత్నగిరి కాలనీలో సోమవారం ఇంటింటి బజారు కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు తదితర సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ యాదగిరి హామీ ఇచ్చారు. కాలనీవాసులు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యులు బోయపల్లి రేణుక, శ్రీనుగౌడ్, పూల సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో కోఆప్షన్ సభ్యుల ఎంపిక సందడి

**చిట్యాల రూరల్, జనవరి 07, ప్రభాతవార్త :**
పల్లెల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తికాగా, కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. దీంతో గ్రామ పంచాయతీల్లో మరోసారి రాజకీయ సందడి ఊపందుకొంది. ప్రతి గ్రామ పంచాయతీ పాలకవర్గంలో అదనంగా మరో ముగ్గురు కోఆప్షన్ సభ్యులను నియమించాల్సి ఉండటంతో గ్రామాల్లో చర్చలు జోరందుకున్నాయి. సాధారణంగా పురపాలక సంఘాలు, మండల పరిషత్తుల్లో ఈ కోఆప్షన్ పదవులు మైనార్టీలకు దక్కుతాయి. అయితే గ్రామ పంచాయతీల్లో నిబంధనలు కొంత భిన్నంగా ఉన్నాయి. పంచాయతీల అభివృద్ధికి మార్గదర్శకంగా సూచనలు, సలహాలు ఇచ్చే అనుభవజ్ఞులను కో ఆప్షన్ సభ్యులుగా నియమించాలి.

### ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే..

**ఎస్.పీ జయలక్ష్మీ ఎంపీడీవో, చిట్యాల**



ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే గ్రామపంచాయతీ కోఆప్షన్ ఎంపిక ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుంది. పంచాయతీ చట్టం ప్రకారం ముగ్గురు కోఆప్షన్ సభ్యుల ఎంపికకు అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.

### ఓటు హక్కు లేదు..సలహాదారులుగా మాత్రమే...

కో ఆప్షన్ సభ్యులకు గ్రామసభల్లోనూ, పంచాయతీ సమావేశాల్లోనూ ప్రత్యేక స్థానం ఉంటుంది. వార్డు సభ్యులతో సమానంగా ప్రోటోకాల్ ఉంటుంది. గ్రామాభివృద్ధికి సంబంధించి వీరిచ్చే సలహాలు, సూచనలకు ప్రాధాన్యం ఉంటుంది. సమావేశాలకు హాజరై చర్చల్లో పాల్గొనవచ్చు. కానీ ఏదైనా అంశంపై తీర్మానం చేసేటప్పుడు ఓటువేసే అధికారం ఉండదు. కేవలం పంచాయతీకి సలహాదారులుగా మాత్రమే వ్యవహరిస్తారు. దీనిపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయాల్సి ఉంది. పంచాయతీ నిధుల వినియోగం, అభివృద్ధికి సంబంధించి ప్రణాళికల రూపకల్పనల్లో వీరిపాత్ర కీలకం కానుంది.

### సభ్యుల ఎంపిక ఎలా...

గ్రామ పంచాయతీల పాలకవర్గంతో పాటు సమాన హోదా ఉండే కో ఆప్షన్ సభ్యుల ఎంపికపై గ్రామాల్లో జోరుగా చర్చలు సాగుతున్నాయి. సభ్యుల్లో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, ప్రభుత్వ కార్యకలాపాలు, జీవోలు, పాలనాపరమైన అంశాలపై పట్టు ఉన్న ఒక విశ్రాంత ఉద్యోగిని సభ్యుడిగా ఎంపిక చేయాలని నిబంధనలు సూచిస్తున్నాయి. మరొకరు పంచాయతీ అభివృద్ధికి పాటు పడిన వారు, భారీగా విరాళాలిచ్చిన దాతలు లేదా గ్రామాభివృద్ధికి తోడ్పడే ఎన్ఆర్ఐలను ఎన్నుకోవాల్సి ఉంటుంది. వీరి ఎంపికలో సర్పంచితో పాటు స్థానిక ఎమ్మెల్యే నిర్ణయం కీలకం కావడంతో పదవిని ఆశించే కొంత మంది ఆశావహులు అప్పుడే గ్రామాల్లో ముమ్మరంగా మంతనాలు ప్రారంభించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు సైతం తమకు అనుకూలమైన వారిని ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

# నేరడలో ఆలయాన్ని దర్శించిన త్రిదండి రామచంద్ర జీయర్ స్వామి

**45వ మార్గశిర ధనుర్మాస వ్రతంలో పాల్గొన్న రామచంద్ర జీయర్ స్వామి**





**చిట్యాల రూరల్, జనవరి 07, ప్రభాతవార్త :** చిట్యాల మండలం నేరడ గ్రామంలోని శ్రీఆండాళ్ శ్రీఆల్వార్ల సహిత శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని త్రిదండి రామచంద్ర జీయర్ స్వామి బుధవారం దర్శించారు. 45వ మార్గశిర ధనుర్మాస వ్రతంలో భాగంగా గ్రామానికి విచ్చేసిన స్వామి వారికి దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ భక్త బృందం ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా మహిళలు మంగళహారతులతో, మేళతాళాలు, సంకీర్తనల మధ్య జయ గోవింద, జై శ్రీమన్నారాయణ నినాదాల మధ్య ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆలయ ప్రాంగణంలో అర్చకులు శ్రీరంగం పాండురంగాచార్యులు, మరిగంటి శ్రీనివాసాచార్యులు, మరిగంటి లక్ష్మీనరసింహాచార్యులు, చక్రవర్తుల ఉదయ్ కుమారాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శ్రీఆండాళ్, శ్రీఆల్వార్లు, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాలను దర్శించి మంగళ శాసనములు ప్రసాదించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ పాపని జనార్ధన్ మాట్లాడుతూ శ్రీత్రిదండి రామచంద్ర జీయర్ స్వామి తమ ఆలయాన్ని నాలుగోసారి దర్శించడం ఆనందకరమన్నారు. స్వామివారి మంగళ శాసన ప్రభావంతోనే పురాతన ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం, పునఃప్రతిష్ఠాపనోత్సవాలు విజయవంతంగా జరిగాయని తెలిపారు. దేవాలయ నిత్య పూజల కోసం శాశ్వత నిధిగా రూ.50 లక్షలు ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు వెల్లడించారు. ఈమేరకు స్వామివారి మంగళ శాసనాన్ని కోరగా స్పందించిన జీయర్ స్వామి ఈ సంకల్పం ప్రశంసనీయమని త్వరలోనే నెరవేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు పిల్లలమర్రి లక్ష్మయ్య, ప్రధానకార్యదర్శి ముషం శ్రీనివాస్, ఆనందం కృష్ణయ్య, చెరుపల్లి గోవర్ధన్, ముషం భరత్ కుమార్, దేవాలయ దాతలు పాశం స్వరూపా రామ్ రెడ్డి, దుబ్బాక ప్రమోద రంగారెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి కృష్ణయ్య, జట్టి యాదయ్య యాదవ్, సంకోజు శిరీషతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# పుట్టిన ఊరు కన్నతల్లి లాంటిది అభివృద్ధి చేయాలి

**నార్కట్ పల్లి, ప్రభాతవార్త జనవరి 0 7**



ప్రతి ఒక్కరికి కన్నతల్లి లాంటిది ఊరు గ్రామం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర గిడ్డంగుల గోదాం కార్పొరేషన్ రిటైర్డ్ రీజినల్ మేనేజర్ అద్దంకి కృష్ణమాచారి తెలిపారు. బుధవారం నార్కట్ పల్లిలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో నూతన పాలకవర్గానికి దేవస్థానం తరఫున వేద ఆశీర్వచనం చేసి, అనంతరం శాలువాలు, డైరీలతో సన్మానించి మాట్లాడారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చందేలా చూడాలని, ప్రతి వీధిని మెరుగుపడేలా కృషి చేయాలని సూచించారు. తాను చిన్నప్పుడు ఇదే దేవాలయంలో ఒకటవ తరగతి చదివి, అనంతరం దశలవారీగా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసించి, ఉపాధ్యాయునిగా పనిచేసి, తిరిగి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఉన్నత ఉద్యోగం పొందాన ని, ఈ స్ఫూర్తిని తనకు విద్య నేర్పిన గురువు, భయము,భక్తితో అవలంబించిందని, నేటి సమాజం మారిపోయిందని, ఈనాటి పిల్లలకు కూడా భయం, భక్తి నేర్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జే రిపోతుల భరత్ గౌడ్, ఉప సర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ దోస పాటి ప్రసాద్,ఐతరాజు రమేష్, సామ కొండల్ రెడ్డి, బండారు రమేష్, కొప్పు నరసింహ, అర్చకులు కారంపొడి కృష్ణమా చార్యులు, వే ణాచార్యులు, వార్డు సభ్యులు వడ్డేగోని రామలింగం, పాలకూరి అండా లు, మంద ఉమా గిరి, బకరం జనార్ధన్, జిల్లా మహేష్, మట్టిపల్లి శ్రీను, మేడబోయిన మంగ శ్రీను, బోయపల్లి ధనలక్ష్మి శ్రీనివాస్, దాచేపల్లి రవీందర్, బండారు రమేష్, బూరుగు జనార్ధన్, నల్లగొండ శ్రీనివాస్, దేవరశెట్టి నారాయణ, బాసట్టి శ్రీనివాస్, పసునూరి చంద్రశేఖర్, సురిగి కృష్ణ,బాసెట్టి ప్రవీణ్ పాల్గొన్నారు.




## జాతీయ సమైక్యత శిబిరానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక రేపు

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 07**



ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల నైపుణ్యాలు పెంచే దిశగా భారత ప్రభుత్వ క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో మరియా కాలేజ్ కొట్టాయం కేరళ రాష్ట్రంలో ఫిబ్రవరి 17నుండి 23వరకు నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరానికి2026కు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ఎంపికకు సంబంధించిన నల్లగొండలోని ఎంజీయూ పరిధిలోని డిగ్రీ, జూనియర్ కళాశాలలు మరియు పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల నుంచి వాలంటీర్ల ఎంపికలు జనవరి 8వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగు తుందని జాతీయ సమన్వయకర్త డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి తెలిపారు. ఈ ఎంపికలో కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంగ్లీష్ హిందీ నాయకత్వ లక్షణాలు కల్చరల్ అంశాలలో ప్రతిభ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు ఉత్తమ ప్రతిభ చూపిన 1బాలురు 1బాలికలు జాతీయ సమైక్యత శిబిరానికి పంపించడం జరుగుతుందన్నారు. నేటి నుండి లా పరీక్షలు. ఎంజీయూ పరిధిలోని లా మొదటి సెమిస్టర్ పరీక్షలు నేటితో మొదలైనట్లు సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి తెలిపారు.

## రామలింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన...నేతగాని

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 07**



చెర్వుగట్టు గ్రామానికి చెందిన గోలి పుష్పమ్మ కొడుకు గోలి రామలింగయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ నిన్న మధ్యాహ్నం ఆకాలా మరణం చెందడం జ రి గిం ది . . ఈ ంో జు రామలింగం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి..వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధర్యం చెప్పితూ రామలింగం మరణం ఆ కుటుంబానికి తీరని అన్యాయం అని ఆ లోటు ఎవరు తీర్చలేనిది అని ఆ కుటుంబానికి దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ..ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన చెర్వుగట్టు ..సర్పంచ్ నేతకాని కృష్ణయ్య ..రేగట్టె నవీన్ రెడ్డి .. వారితో పాటు,మాజీ చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి,గ్రామ శాఖ అద్యక్షుడు వారాల రమేష్,పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, రేగట్టే నర్సింహ రెడ్డి,దొడ్డి యాదయ్య పంతులు,మల్గ శంకర్,కూకుట్ల చంద్రయ్య,కూకుట్ల గణేష్,వార్డు సభ్యులు కూకుట్ల శ్రీకాంత్,వంటెపాక శిరీష్ శివ,గడుసు శ్రీనివాస్ రెడ్డి,చీర లింగయ్య,దొడ్డి నర్సింహ,బాలెం జంగులు,మిట్ట వెంకట్ రెడ్డి, గౌరీదేవి లక్ష్మయ్య,కటిక లింగయ్య,బండ వెంకన్న,మందుల నర్సింహ,గౌరీదేవి రాజు,వంటెపాక శేఖర్,నామ శంకర్,కట్ట రాంబాబు,బీంపాక శంకర్,కట్ట సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

### తరచూ దొంగతనాలకు పాల్పడుతున్న అలవాటైన నేరస్తులకు కఠిన హెచ్చరిక

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ టౌన్ జనవరి 07, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో తరచూ దొంగతనాలు, చోరీలు, చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలో చోరీలు వంటి నేరాలకు పాల్పడుతున్న అలవాటైన నేరస్తులపై జిల్లా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. జిల్లాలో గతంలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులందరినీ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రానికి హాజరు పరచి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి, నేరాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో నేరాలను మానుకొని, సమాజంలో గౌరవప్రదమైన, చట్టబద్ధమైన జీవితం గడపాలని వారికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో నేరాలకు అలవాటుపడిన వ్యక్తుల కదలికలపై పోలీస్ శాఖ ఇప్పటికే ప్రత్యేక నిఘా బృందాలు, నైట్ పెట్రోలింగ్ టీములు, సీసీటీవీ నిఘా వ్యవస్థల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తరచూ నేరాలకు పాల్పడుతున్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, అనుమానితులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. తరచూ నేరాలకు పాల్పడుతున్న నిందితులు తమ ప్రవర్తనను వెంటనే మార్చుకోకపోతే, ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ రౌడీ షీట్‌లు, బైండోవర్ కేసులు, కఠిన చట్టాల కింద అరెస్టులు మరియు రిమాండ్ వంటి చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కఠినంగా హెచ్చరించారు. ప్రజల ఆస్తి, ప్రాణ భద్రతలకు ముప్పుగా మారే నేరస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అలాగే, దొంగతనాలకు పాల్పడే ముఠాలు, తిరుగుబాటు నేరస్తులు, అంతర్రాష్ట్ర నేరస్తులపై ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి వారి నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పొరుగువారితో సమన్వయం ఉంచాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు కనిపిస్తే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నేరాలపై జీరో టాలరెన్స్ విధానంతో పని చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. దొంగతనాలకు పాల్పడుతున్న వారు సత్ప్రవర్తనతో నేరాలను మానుకొని ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయాలని, అలాంటి వారికి పోలీస్ శాఖ తరఫున అవసరమైన సహాయ-సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు.

# నల్గొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధం

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదినికి వివరించిన జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్





**నల్గొండ. ప్రభాత వార్త .ప్రతినిధి .జనవరి 7** బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అధికారులతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు వివరిస్తూ జిల్లాలోని 7 మున్సిపాలిటీలో ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామన్నారు. అఖిలపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటరు జాబితా పై వారు ఇచ్చిన అభ్యంతరాలు స్వీకరించామని, ఓటరు జాబితాలో ఫోటోలు రావాలని కొంతమంది రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగారని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేశామని, అలాగే బ్యాలెట్ బాక్సులు, టీముల ఏర్పాటు, సిబ్బంది శిక్షణ, తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని జిల్లా కలెక్టర్ల తో మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను ఓటరు జాబితా మరియు అఖిలపక్ష సమావేశాల ఏర్పాటు , సమావేశంలో వారు చెప్పిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని, ఎన్నికల కమిషన్ ఎప్పుడు నోటిఫికేషన్ జారీ చేసిన ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేసుకోవాలని , అఖిలపక్ష ప్రతినిధుల నుండి ఓటరు జాబితా పై స్వీకరించిన అభ్యంతరాలు, వారు చెప్పిన అభ్యంతరాల ను పరిగణంలోకి తీసుకొని తుది ఓటరు జాబితా ప్రకటించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు ,రిసెప్షన్ కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసుకోవాలని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి తదితరులుఈ వీడియో కాన్ఫెరెన్స్ కు హాజరయ్యారు.

# విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి

### ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్

**నల్గొండ జనవరి 07, ప్రభాతవార్త:** విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవార్చుకోవాలని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అన్నారు. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్2 వాలంటీర్లు తిప్పర్తి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. సేవ చేయడం ద్వారా మంచి లక్షణాలు అలవర్చుకొని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని అనేక ఉదాహరణల ద్వారా తెలియజేశారు. గత ఐదు రోజులుగా తిప్పర్తి గ్రామంలో ఉంటూ విద్యార్థులు చేసినటువంటి సేవలను తెలుసుకొని వాళ్లను అభినందించారు. విద్యార్థులు తిప్పర్తి గ్రామంలోని హై స్కూల్, ప్రభుత్వ ఆసుపత్రిని, తిప్పలమ్మ గూడెంలోని పాఠశాలను శుభ్రపరచడం జరిగింది. అలాగే పాఠశాల ప్రాంగణంలో నేల కూలిన చెట్లను మరమ్మత్తు చేసి నిలబెట్టారు. అంతకు ముందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రిన్సిపాల్ డా. బెల్లి యాదయ్య ప్రత్యేక శిబిరాన్ని సందర్శించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని కలిగియుండాలని అన్నారు. వ్యక్తిత్వమే ఒక వ్యక్తిని సమాజం ముందు గొప్పగా నిలబెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. వెంకట్ రెడ్డి, ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.






# ప్రజల సమస్యలను.పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ .బి .చంద్రశేఖర్




**నల్గొండ .ప్రభాతవార్త .ప్రతినిధి జనవరి 7** బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో రెవెన్యూ అంశాల పై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న భూ భారతి, భూ రికార్డులు, భూమి వివాదలు, రెవెన్యూ సదస్సులలో సాదా బైనామా లపై వచ్చిన దరఖాస్థలను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. ప్రతి మండలంలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులను సమీక్షించాలని ,భూ సంబంధ వ్యవహారాలలో పారదర్శకతకు ప్రాద్యనత ఇవ్వాలని తెలిపారు. అసైన్డ్ భూముల విషయంలో పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని చెప్పారు. విద్యార్థుల ఉపకార వేతనాలకు సంబంధించి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా కుల, ఆదాయ ధ్రువపత్రాలను వెంటనే ఇవ్వాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేసే కార్యక్రమంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక పెట్రోల్ బంకు ఏర్పాటు చేసేందుకు స్థలాలకై చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ లో భాగంగా ఇప్పటివరకు 61 శాతం పూర్తి చేయడం జరిగిందని, దీనిని 75 శాతానికి తీసుకు వెళ్లేందుకు ప్రతిరోజు బిఎల్ఓ లతో సమీక్షించాలని అన్నారు. రెవిన్యూ అధికారు లందరూ అంకితభావంతో, చిత్త శుద్ధితో పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని చెప్పారు. ఈ సమీక్ష సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు, తహసిల్దార్లు హాజరయ్యారు.

# నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ సెమినార్

### ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్



**నల్గొండ టౌన్ జనవరి 07, ప్రభాత వార్త:** నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో సోషల్ సైన్స్ ఆధ్వర్యంలో ఐసియస్ యస్ ఆర్ యస్ ఆర్ సి మరియు పి ఎమ్ ఉషా వారి ఆర్థిక సహకారంతో రెండు రోజుల జాతీయ సదస్సు ను "వికసిత్ భారత్ 2047, స్ట్రాటజీస్ అండ్ చాలెంజెస్" అనే అంశం పైన ఈనెల 8,9 తేదీల్లో జరగనున్నాయి. జాతీయ స్థాయి సెమినార్ ను రెండు రోజులు పాటు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సెమినార్ కు వివిధ రాష్ట్రాల్లో ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు మరియు రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాలు అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు రీసెర్చ్ స్కాలర్స్ తదితరులు పరిశోధనాత్మక వ్యాసాలు రాసి వాటిని సెమినార్ లో ప్రజెంట్ చేయనున్నారు. నాగార్జున ప్రభుత్వ కళాశాలలో జరుగు జాతీయ సెమినార్ ను విజయవంతం చేయాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ పిలుపునిచ్చారు. అదేవిధంగా సెమినార్ డైరెక్టర్ డాక్టర్ మునిస్వామి మాట్లాడుతూ.. ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవడంతో పాటు విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. సెమినార్ కన్వీనర్ డా. అదే మల్లేశం మాట్లాడుతూ.. పరిశోధనాత్మక సెమినార్లు నిర్వహించడం ద్వారా కళాశాలలో పరిశోధనాత్మక అంశాలలో మెరుగుదల కనిపిస్తుందిని అన్నారు.

## కనీసం కుటుంబం కోసమైనా సేంద్రీయ పద్ధతిలో వరి ధాన్యం పండించాలి

**వలిగొండ జనవరి 7 ప్రభాతవార్త :**

ప్రతి రైతు తన కుటుంబం కోసమైనా సేంద్రియ పద్ధతిలో వరి ధాన్యం పండించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణారెడ్డి రైతులకు సూచించారు. బుధవారం వలిగొండ, రామన్నపేట, నార్కట్పల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామంలోవ్యవసాయ క్షేత్రం లో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి రైతు తన సొంత పొలంలో కుటుంబానికి సరిపడా వరి ధాన్యాన్ని సేంద్రీయ పద్ధతిలో పండించి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని



సూచించారు. వరిగడ్డి తగలబెట్టకుండా భూమిలో కలియ దున్నాలని తద్వారా భూసారం పెరిగి మంచిగా ఎదుగుదల పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏడిఏ వెంకటేశ్వర్లు, మదర్ తెరిసా ప్రతినిధి రాజు, రైతు ఉత్పత్తిదారుల చైర్మన్లు, డైరెక్టర్లు బాలశౌరి, ఆంజనేయులు, గోపాల్, నరసింహ, విజయ్, భాస్కర్, అశోక్ రెడ్డి, ప్రియాంక, నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న డి ఏ లను మంజూరు చేయాలి

**రామన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త**

ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పెండింగ్ డి.ఏ లను వెంటనే ఇవ్వాలని అలాగే రిటైర్డ్ ఉద్యోగుల గ్రాడ్యూటీ, కమ్యూనిటేషన్ బకాయిలను, సర్వీస్ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లును ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పి ఆర్. టి .యు .టి .ఎస్ జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ భీమిలి ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల విద్యాధికారిని గవ్వ జ్యోతి ఆధ్వర్యంలో మండల కేంద్రము కార్యాలయంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చిత్తశుద్ధి కోల్పోయిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ విడుదల చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగుల గ్రాడ్యూటీ, కమ్యూనిటేషన్ బకాయిలను, సర్వీస్ ఉపాధ్యాయుల పెండింగ్



బిల్లులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా చైర్మెన్ చుక్కారపు విజయ్ కుమార్, మండల శాఖ అధ్యక్షులు కై రోజు లింగాచారి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహీం,శ్రీనివాస్ రెడ్డి, భాస్కరాచారి,శ్రీనివాసరావు, మండల బాధ్యులు అబ్దుల్ ఖయ్యూం, లింగస్వామి ,మణి, వెంకటేశం, ఆనంద్, మహేష్, అజీజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలి



**రామన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త**

రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి.సబిత అన్నారు. రోడ్డు రవాణా భద్రత మాసోత్సవోల సందర్భంగా బుధవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.సత్తయ వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ డ్రైవింగ్ లేదా కాలి నడకన వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్టు, హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధన ఉల్లంఘించిన యడల మోటార్ వాహన చట్టం ప్రకారం శిక్షకు అర్హులవుతారని, వాటిపట్ల అందరూ అవగాహనతో ఉండాలని సూచించారు.18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు లైసెన్సులు పొందాలని డ్రైవింగ్ లైసెన్స్ లేనియెడల దొరికితే వారి తల్లిదండ్రులు శిక్షకు అర్హులు అవుతారని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ అనుగుణంగా రోడ్డు క్రాస్ చేసి వెళ్లాలని, సిగ్నల్స్ చూసుకుంటూ బండి డ్రైవింగ్ చేస్తూ వెళ్లాలని తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన వారందరూ చేత ఈ మాతోత్సవాల సంబంధించిన ప్లేడ్జును ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ నుండి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు హర్షవర్ధన్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, రామన్నపేట తహశీల్దార్ లాల్ బహుదూర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎ. మసీద్, కమిటీ సభ్యులు, ఏజీపి సుక్క శ్రావణ్ కుమార్, సీనియర్ అడ్వకేట్ జినుకల ప్రభాకర్, ప్యానల్ అడ్వకేట్ లు బి.డేవిడ్, మామిడి వెంకట్ రెడ్డి, అడ్వకేట్ లు ఎన్.మోగిలయ్య, దినేష్, యాదాసు యాదయ్య, కునూరు శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.జగదీష్, మండల విద్యాధికారి గవ్వ జ్యోతి, సబ్ ఇన్స్పెక్టర్ డి.నాగరాజు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు, స్కూల్ కరస్పాండెంట్ చిట్టిబాబు, మల్లిఖార్జున్, నరేందర్ రెడ్డి, మాటిన్, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కోక సబిత, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, జూనియర్ కళాశాల విద్యార్థులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆదర్శంగా నిలవాలి

**గుండాల, జనవరి 7 ప్రభాతవార్త:**

యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు గుజ్జ సోమ నరసయ్య అన్నారు.గుండాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం పరిసర ప్రాంతంలో యువకుడు సింగారం సోమరాజ్ ప్రారంభించిన టీ స్టాల్ను ఆయన సందర్శించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి తీవ్రమైన పోటీ ప్రపంచంలో యువకులు కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.ఉన్నత విద్యలు అభ్యసించిన యువత కూడా వ్యాపార రంగంలోకి వచ్చి తమ నైపుణ్యంతో ముందుకు సాగితే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడంతో పాటు ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్, ఉమేష్, వెంపటి సురేష్ పాల్గొన్నారు.







## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

**:తెలంగాణ ఉద్యమ నేత ఎస్కే చాంద్**

**రామన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త :**




యువత రాణించేలా దాతలు ప్రోత్సహించాలని బి.ఆర్.ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ నేత షేక్ చాంద్ అన్నారుఇటీవల గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ.ర్పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ఆర్ .బి .ఎల్ సెవెన్ హిల్స్ క్రికెట్ టీం సభ్యులకు బుధవారం ఎస్కే చాంద్ టీ షర్టులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో విజయం సాధించాలని యువత చెడు మార్గాలను అనుసరించకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీం కెప్టెన్ బిర్రు వెంకట్, పాండు, ఎండి ఆరిఫ్, నిక్కి, శ్రీశైలం, బత్తుల శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జలాశయాల సర్వే పగడ్బందీగా నిర్వహించాలి

**గుండాల, జనవరి 7 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ జలాశయాల సర్వేను పగడ్బందీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని గుండాల తాసిల్దార్ ఎస్. హరికృష్ణ సూచించారు. గుండాల మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సర్వేలో భాగంగా నిర్వహించిన 7వ చిన్న తరహా జలాశయాల సర్వే , 2వ జలాశయాల సర్వే శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని చెరువులు, కుంటలు, బావులు, బోర్లు తదితర జల వనరుల గణనతో పాటు, వాటి ఆధారంగా ఎంత మేరకు నీటి



పారుదల భూమి ఉన్నదీ సర్వేలో ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ సర్వే ద్వారా భవిష్యత్తులో నీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయ ప్రణాళికలకు కీలక సమాచారం అందుబాటులోకి వస్తుందన్నారు.ఈ సర్వే నిర్వహణ కోసం ఏఈఓలు, ఓటీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లను ఎన్యూమరేటర్లుగా నియమించినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి బాధ్యతతో పని చేయాలని సూచించారు.ఈ శిక్షణ తరగతులను మండల గణాంకాధికారి జి. శ్రీనివాస్ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం. చండీరాణి, మండల వ్యవసాయాధికారి ఈ. సూరజ్ కుమార్, ఏపీవో ఇమ్మానుయేలుతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి పద్మనాభా ఆలయ దర్శనం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 07 (ప్రభాతవార్త):**

కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో ఉన్న చారిత్రక శ్రీ అనంత వద్మనాభస్వామి ఆలయంలో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి ఈ రోజు దర్శనం చేసుకున్నారు. శ్రీమహావిష్ణువు స్వరూపమైన అనంతపద్మనాభస్వామి వారి శాంతివంయమైన సాన్నిధ్యం, గొప్ప వైష్ణవ సంప్రదాయం, కాలాతీతమైన ఆలయ



శిల్పకళ హిందూ ధర్మం మరియు భారతీయ సంస్కృతిలోని ఆధ్యాత్మిక మహత్తును ప్రతిబింబిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ దర్శనం మనసును నిండా తాకి, వినయంతో నింపి, పరమానందాన్ని అందించిన మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిగా నిలిచిందని తెలిపారు.

## హెల్మెట్ ధరించండి.. సురక్షితంగా ఇంటికి చేరండి

**.!సీ ఐ, పి ఎన్ డి ప్రసాద్**

**మాడుగులపల్లి, జనవరి 07ప్రభాతవార్త**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా, బుధవారం వేములపల్లి, మాడుగులపల్లి పోలీసుల తో కలసి రూరల్ సీ ఐ. పి ఎన్ దుర్గా ప్రసాద్ వేములపల్లి నుంచి మాడుగులపల్లి టోల్ ప్లాజా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించి సురక్షి త ప్రయాణం చేయాలనీ,అవగాహనా కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి వాహన దారులకు అవగాహనా కల్పించారు. కార్యక్రమం లో



వేములపల్లి, మాడుగులపల్లి ఎస్ ఐ లు వెంకటేశ్వర్లు, క్రిష్ణయ్య పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూల్చివేతలకు వ్యాపారులు సహకరించాలి

## సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

**మిర్యాలగూడ, జనవరి 7 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని నేషనల్ హైవే (167 ) రోడ్డు విస్తరణ పనులు అడ్వాన్స్ దశకు చేరుకున్నాయని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. బుధవారం రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.టౌన్ పరిధిలోని గణేష్ మార్కెట్ నుంచి రాజీవ్ చౌక్ వరకు 90 అడుగులు, రాజీవ్ చౌక్ నుంచి సుధా బ్యాంకు వరకు 84 ఫీట్ల వెడల్పుతో ఫోర్ లైన్ బీటి రోడ్డు, సెంట్రల్ లైటింగ్, ఫుట్ పాత్, డ్రైనేజీ సదుపాయాల వంటి నిర్మాణాలు చేపట్టనున్నట్లు చెప్పారు. సుమారు కిలోమీటర్ మేర రోడ్డు విస్తరణ చేపట్టేందుకు రూ. 54 కోట్లు భూ సేకరణకు కేటాయించగా ఇప్పటికే 205 మంది లబ్ధిదారులకు రూ. 44 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన 55 మంది లబ్ధిదారులు తమ డాకుమెంట్లను కార్యాలయంలో అందజేసి



పరిహారం పొందాల్సిందిగా కోరారు. వ్యాపారులకు ఇచ్చిన 60 రోజుల గడువు పూర్తయినందున షాపులు, ఇంటి ఓనర్స్ విస్తరణలో భాగంగా చేపట్టే కూల్చివేతలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీలలో పర్మిషన్స్ పొంది నిబంధనల ప్రకారం రోడ్డు నుంచి సెట్ బ్యాక్ వదిలేసి నిర్మించుకోవాలని కోరారు. విస్తరణ పనులకు పట్టణ ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఆయన వెంట ఆర్ ఐ లు రామకృష్ణ, కృష్ణయ్య ఉన్నారు.

# కాంగ్రెస్ బిగ్ షాక్...

## పార్టీని వీడిన హోలియ దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్

**బీబీనగర్, జనవరి 7 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీలో గత 40 సంవత్సరాలుగా పనిచేసిన మాకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి చెందిన హోలియదాసరి సఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్ మాజీ ఎంపీటీసీ టంటం భార్గవ్ లు బుధవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తాతల కాలం నుండి కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకున్న మమ్మల్ని కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించేందుకు తాము శక్తి వంచన లేకుండా పని చేశామని, తీరా అధికారంలోకి వచ్చాక మమ్మల్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ లు మమ్మల్ని రాజకీయంగా వాడుకొని తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ కోసం తాము కృషి చేశామని, కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో మా కులానికి అన్యాయం జరిగిందని తెలిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గత ఎన్నికల్లో మా కులంను వాడుకొని వదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వీడుతున్నందుకు మాకు బాధగా ఉన్న తప్పడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడిన మేము ఇప్పట్లో ఏ పార్టీలో చేరేది లేదని తేల్చి చెప్పారు. మాజీ



ఎంపిటిసి టం టం భార్గవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పై, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై ఉన్న అభిమానంతో పార్టీకి కట్టుబడి పని చేశామని, కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీలో నుంచి వచ్చిన కొంతమంది నాయకులు మమ్మల్ని పార్టీలో ఎదగకుండా అణగద్రొక్కె ప్రయత్నం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటులా పనిచేసిన మమ్మల్ని ఎదగకుండా రాజకీయ నాయకులు కుట్రలు పన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న వారిని మోసం చేయడం చాలా బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కుట్రలు జరుగుతున్నాయి. ఎమ్మెల్యే గారు కాస్త గమనించండి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో పని చేసే వారికి ప్రాధాన్యత తగ్గిందని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలవకముందు ఉన్న ప్రాధాన్యత గెలిచినంక తమకు పార్టీలో ప్రాధాన్యత లేకపోవడం వల్లనే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## డా. ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాల ప్రారంభం

**జెండా ఊపి క్రీడలను ప్రారంభించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**ఆత్మకూ ర్ (ఎం) జనవరి 7 ప్రభాతవార్త :**



డా. ఆరుట్ల కమలాదేవిరామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఉన్నత పాఠశాలల బాల బాలికల కోసం నిర్వహించిన డా. ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు నిర్వహించిన మార్చ్ పాస్ట్‌ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ ముద్దుబిడ్డలైన డా. ఆరుట్ల దంపతుల పోరాట స్ఫూర్తిని స్మారక క్రీడల ద్వారా




బాలబాలికల్లో నాటుతున్నారని ప్రశంసించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సంఘటిత శక్తి, నాయకత్వ లక్షణాలు, వ్యూహాత్మక ఆలోచన పెంపొందుతాయని పేర్కొన్నారు. పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా కొత్త మహదేవ్ రెడ్డి వ్యవహరించగా కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండ్రు శోభారాణి ,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ ,మాజీ ఎమ్మెల్యే, సి.పి.ఐ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి,సి.పి.ఐ. సీనియర్ నాయకులు యానాల దామోదర్ రెడ్డి ,ఆత్మకూర్ సర్పంచ్ బీసు ధనలక్ష్మీ ్మ చందర్ గౌడ్, తాసిల్దార్ లావణ్య ,సీఐ హనుమంతు ,అఖిలపక్షాల నాయకులు మజ్జిగ నవీన్, దొంతరబోయిన మురళి కృష్ణ ,యాస లక్ష్మారెడ్డి, బీసుచంద్రగౌడ్ ,యాస కవిత, జన్నాయి కోడెనగేష్ ,యాస ఇంద్రారెడ్డి ,ప్రతి కంఠం పూర్ణచంద్రరాజు, రచ్చ గోవర్ధన్ ,గజరాజు కాశీనాథ్‌తో పాటు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

**మిర్యాలగూడ, జనవరి 7 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణ పరిధిలో ని 27 వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ రేబెల్లి లోహిత్ బుధవారం కాంగ్రెస్ పార్టీ కి రాజీనామ చేసి బీ ఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్ధ గులాబీ జెండాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. రోహిత్ వెంట సుమారు 200 మందితో కలిసి పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండ గట్టి బీ ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, పద్మశెట్టి కోటేశ్వర రావు,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, లింగంపల్లి చీరంజీవి, ఎండి.షోయబ్,పునాటి లక్షీ ్మనారాయణ, కోల రామస్వామి, కంచి సత్యనారాయణ, యర్రమళ్ళ దినేష్, గంగుల బిక్షం యాదవ్, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్ తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ చంద్రశేఖర్ రావు దాతృత్వం.

**మిర్యాలగూడ, జనవరి 7. ప్రభాతవార్త:.**



మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తిధి భోజనం కార్యక్రమం ద్వారా బుధవారం పాఠశాల విద్యార్థులకు చక్కని విందు భోజనం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతయ్య జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు మంచి భోజనం అందించాలని లక్ష ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం ఇలాంటి కార్యక్రమాలు చేయడం హర్షణీయమన్నారు. ఇదే స్ఫూర్తితో పాఠశాల విద్యార్థులకు చక్కని భోజనం అందించేలా దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె సలీమా, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి ప్రధానోపాధ్యానికి సన్మానం

**మోత్కూర్ జనవరి 7 ప్రభాతవార్త**



మోత్కూరు ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన దేవినేని అరవిందరాయుడును జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాభారతి ఉపాధ్యక్షుడు ఈ రాంప్రసాద్, మాజీ ప్రధాన కార్యదర్శి మర్రి జయశ్రీ, మాజీ అధ్యక్షుడు టి ఉప్పలయ్య, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకుడు డి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# అమరుల ఆశయాలు సాధించాలి

: మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్ రావు

**కమ్యూనిస్టు ఉద్యమంలో యానాల నరసయ్య పాత్ర మరువలేనిది**

**గరిడేపల్లి, జనవరి 7, ప్రభాతవార్త :** కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలు చేసిన అమరుల ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, నేరేడుచర్ల మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్ రావు అన్నారు. గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సిపిఎం సీనియర్ నాయకులు యానాల నరసయ్య 9వ వర్ధంతి సభ బుధవారం సిపిఎం మండల కార్యదర్శి శేఖర్ యకూబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో మేఘన మెట్ల సీతారామయ్యకు ప్రధాన అనుచరుడిగా ఉండి గ్రామంలో భూమి పేదలకు పంపిణీలో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో తనదైన శైలిలో ఈ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి నరసయ్య అని తెలిపారు. సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శిగా, సింగిల్ విండో డైరెక్టర్ గా 30 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం పనిచేశారని తెలిపారు. స్వర్గీయ నరసయ్య ఆశయాలను సాధించాలని కోరారు. కేంద్రంలో మతోన్మాద బిజెపి పాలన నిరంకుశంగా తయారైందని తెలిపారు. ప్రధానంగా బిజెపి తెచ్చిన నల్ల చట్టాలు, ఇటీవల ఉపాధి హామీ పథకాన్ని మహాత్మా గాంధీ పేరు మార్చి దేశ ప్రజల, కార్మికుల ఆత్మ అభిమానాన్ని అవమానం చేస్తున్నారని విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024లో సిపిఎం కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంతో కమ్యూనిస్టుల సలహాతో వచ్చిన ఈ పథకం కూలీలకు 100 రోజుల పనిని కల్పించిందన్నారు. పథకం ప్రారంభం నుంచి ఇప్పటివరకు కేంద్రం 90 వాటా తో రాష్ట్ర ప్రభుత్వం 10 వాటాతో మహిళలకు వ్యవసాయ కార్మికులకు 100 రోజుల పనిని కల్పిస్తూ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని జిరాంజీ అనే పేరుతో మార్చి కేంద్ర ప్రభుత్వం 60 వాటా, రాష్ట్ర ప్రభుత్వం 40 వాటా అనే కొత్త సంస్కరణలు తెచ్చిందని తెలిపారు.




కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చేతకాని పనులను మానుకొని మహాత్మా గాంధీ పేరుని పథకానికి కొనసాగిస్తూ అప్పటి జీవో ప్రకారం అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు 200 రోజుల పరిధిని పెంచాలని, వ్యవసాయ పనులకు కూడా అనుసంధానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ తప్పులను సరిదిద్దుకొని ప్రజా వ్యతిరేక విధానాలను మానుకొని ప్రజలకు అవసరమైన పథకాలను అమలు చేయకుంటే కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో మరోసారి ఉద్యమాలు తప్పవని ఆయన హెచ్చరించారు. మొదట నరసయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పళ్ళ వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకులు మేకల నాగేశ్వరరావు, వెలిదండ గ్రామ సర్పంచ్ చనగాని సాంబయ్య, ఉప సర్పంచ్ యానాల సోమయ్య, కొక్కిరేణి సర్పంచి దాసరి శ్రీను, కోనాయిగూడెం సర్పంచ్ సకినాల సైదులు, విద్యావేత్తలు పోటు సీతారామయ్య, ఒటు రామారావు, మాజీ సర్పంచి మా శెట్టి అంజయ్య తోపాటు సిపిఎం మండల కమిటీ సభ్యులు, వెలిదండ గ్రామ వార్డు సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రహదారి భద్రతలు పాటించాలి

**రోడ్డు ప్రమాదాలు నివారించాలి**



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 07,ప్రభాత వార్త :** రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివా రించాలని హుజూర్ నగర్ అదన పు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా కోరారు. రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భం గా బుధవారం హుజూర్ నగర్ లోని పాత బస్టాండ్ లో నిర్వ హించిన న్యాయ విజ్ఞాన సదస్సు లో ఆమె ప్రయాణికులను ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించి మాట్లాడుతూ అమల్లోకి వచ్చిన కొత్త చట్టాల ప్రకారం రోడ్డు ప్రమాదా లకు కారకులైన వారికి కఠినమైన శిక్షలు నిర్దేశించడం జరిగింద న్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఎవరైనా రోడ్డు భద్రతా నియమాలు పాటించా లని, ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్, కారు ఇతర వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ కలిగి ఉండాలని ము ఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు తప్ప నిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పోలీసులు న్యాయవాదులు, ప్రయాణికులు డ్రైవర్లచే రోడ్డు భద్రత నియమాల ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎమ్మెస్ రాఘవరావు, నగేష్, ఉదారి యాదగిరి, శంకర్ నాయ క్, పెండెం సాయిరాం గౌడ్, నాగరాజు నాయక్, రామారావు, ఏఎస్ఐ బలరాం రెడ్డి, న్యాయ శాఖ సిబ్బంది అనిత సుశీల పారా లీగల్ వాలంటీర్లు తదిత రులు పాల్గొన్నారు

## రైతులకు సేవలందించడమే మార్కెట్ కమిటీ లక్ష్యం

**చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మీ నరసింహారావు**



**నేరేడుచర్ల జనవరి 7 ప్రభాత వార్త** రైతులకు సేవలందించడమే మార్కెట్ కమిటీ లక్ష్యమని నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయ లక్ష్మి నరసింహారావు అన్నారు, ఆమె బుధవారం నేరేడుచర్ల మండలం మేడవరం గ్రామంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మార్కెట్ కమిటీలో రైతులకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు, పశు సంపద పెంపొందించేందుకు ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు, ఈ శిబిరములో పశువైద్యాధికారులు జే. నరేష్, బి. రవి ,ఎన్. శ్రీకాంత్, ఏ వెంకన్న లుపశువులకు గర్భాశయ సమస్యలకు, నులిపురుగులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు.ఈ పశువైద్య శిబిరంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మేడారం సర్పంచ్ పారేపల్లి సత్యనారాయణ, ఉపసర్పంచ్ పెద్ది సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల రాకేష్,వార్డ్ మెంబర్లు పల్లె వెంకన్న ,గోట్టెముక్కల రామకృష్ణ, కట్ట రామ రావు, మామిడి వెంకటేశ్వర్లు రాజీవ్ , మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ, గోపాలమిత్రలు, పాల్గొన్నారు

## ఘనంగా లక్ష్మీనర్సింహాస్వామివారికి పాలాభిషేకములు

**మేళ్ళచెరువు జనవరి 07 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం లో బుధవారం ధనుర్మాస ఉత్సవ 23వ రోజు కార్యక్రమాలలో భాగంగా శ్రీలక్ష్మి నర్సింహస్వామి వారికి, పాలభి షేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 23వ



పాశురగానం, పఠనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నరగిరి నాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుం జయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## బీసీలు మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలందరూ వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించి బీసీ బిల్లును ఆమోదించేలా కృషి చేయాలని బీసీ హక్కుల సాధన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం పొందిన 42 బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించి చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో హుజూర్ నగర్ నియోజక వర్గం లో కనీస ఓట్లు కూడా పొందని బిజెపి పార్టీ తిరిగి మున్సిపల్ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలవుతుంద ని జోష్యం చెప్పారు. దేశం లో రాష్ట్రంలో దామాషా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఓటర్ జాబితా పై 527 అభ్యంతరాలు

**నేరేడుచర్ల జనవరి 7 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో ఈనెల 1న ప్రదర్శించిన ముసాయిదా ఓటర్ జాబితాపై 527 అభ్యంతరాలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి బుధవారం తెలిపారు, మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను పురుషులు 6629, మహిళలు 7116, ఇతరులు 1 మొత్తం 13746 ఓటర్లు ఉన్నారని ఈ జాబితా పై ఒకటి నుండి 5వ తేదీ వరకు అభ్యంతరాలపై దరఖాస్తులు తీసుకోగా 527 దరఖాస్తులు వచ్చినట్లు, ముఖ్యంగా వార్డులలో ఓటర్ బదిలీలపై దరఖాస్తులు రాగా వార్డుల వారీగా పరిశీలించి ఈ నెల 10న తుది జాబితా ప్రకటించనున్నట్లు వెల్లడించారు

## సేంద్రియ ద్రావణాలతో చీడ పీడల నియంత్రణ

**కెవికె మృత్తిక శాస్త్రవేత్త కిరణ్**



**గరిడేపల్లి,జనవరి 07, ప్రభాతవార్త :** సేంద్రియ వ్యవసాయంలో ద్రావణాలు, కషాయాలను వినియోగించడం ద్వారా పంటలకు వ్యాపించే చీడపీడలను నియంత్రించవచ్చని గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రం మృత్తిక శాస్త్రవేత్త కిరణ్ తెలిపారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కేవీకే లో సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్యక్రమం మూడో రోజున,కృషి విజ్ఞాన కేంద్రం,నార్మ్,రాజేంద్రనగర్ వారి ఆర్థిక సహకారంతో బుధవారం రైతులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి శాస్త్రవేత్త కిరణ్ మాట్లాడుతూ వివిధ పంటల్లో ఉపయోగించే సేంద్రియ ద్రావణాలు, కషాయాల తయారీ విధానం, వినియోగ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ద్రావణాలు, కషాయాలు పంటల పెరుగుదలకు, పురుగు, రోగ నియంత్రణలో ముఖ్యమైనవని ఆయన వివరించారు. అనంతరం రిటైర్డ్ శాస్త్రవేత్త బి.లవకుమార్ మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ పద్ధతులు, పశుపోషణ,సహజ వనరుల వినియోగం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంపొందించుకోవడం పై సమాచారం అందించారు. డాక్టర్ పి. అక్షిత్ సాయి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సేంద్రియ వ్యవసాయ ప్రోత్సా హక పథకాలు,సబ్సిడీలు, అర్హతలు,దరఖాస్తు విధానాలను వివరించారు. శిక్షణ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, పి అక్షిత్ సాయి, వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.

# కుమ్మర మఠాన్ని అభివృద్ధి చేయాలి.

**ఆలేరు, జనవరి 7,ప్రభాతవార్త:**

కుమ్మర మఠాన్ని అభివృద్ధి చేయాలని కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు ఒరుగంటి గోపాల్ అన్నారు బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఉన్న శాలివాహన కుమ్మరమటంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా కొలనుపాక గ్రామంలో 22 కులాలకు 22 మఠాలు ఉన్నాయని తెలిపారు. అందులో ఒకటైన కుమ్మర మఠం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మఠాల అభివృద్ధికి చర్యలు తీసుకొని, వాటిని నేటి తరానికి అందించాలని వారు కోరారు. అలాగే కుమ్మర కుల బాంధవులందరూ తమకు తోచిన సహాయాన్ని అందించి మఠం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి పరమేశ్వర్, మండల గౌరవ అధ్యక్షులు గంగాధరి ఇస్తారి, ఆలేరు మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్, అసోసియేట్ అధ్యక్షుడు కొరుటూరి బాల్



రాజు, కొరుటూరి బిక్షపతి, తెరల నరసింహులు, రాజకీయ విభాగం నాయకులు కొరుటూరి సతీష్, యువత విభాగం నాయకుడు తాడూరి భాస్కర్, గంగాధరి సత్తయ్య, ఆలేరు టౌన్ అధ్యక్షుడు కొరుటూరి ఉపేందర్, గ్రామ శాఖల అధ్యక్షులు తేరాల సిద్ధులు, కొడెపాక నాగరాజు, కట్కూరి రవి, కొరుటూరి సిద్ధులు, గంగాధరి శ్రీనివాస్, నిడిగొండ ఆంజనేయులు, తాడూరి లక్ష్మయ్య, తేరాల ఇస్తారి తదితరులు పాల్గొన్నారు

## సమాజంలో చదువుతోనే తగిన గుర్తింపు వస్తుంది



**తుర్కపల్లి, జనవరి 7 ప్రభాతవార్త**

సమాజంలో చదువుతూనే తగిన గుర్తింపు వస్తుందని సర్పంచ్ సోమోల వెంకటేశం అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమోల వెంకటేష్ మాట్లాడుతూ చదువును మించిన ఆస్తి లేదని, తల్లిదండ్రులు పిల్లల చదువుపట్ల జాగ్రత్త వహించాలని అన్నారు .పిల్లలు ఉపాధ్యాయుల సలహాల ప్రకారం చదువుకొని ముందుకు సాగాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థులు శక్తి పద్యాలు ఉంటాయని వాటిని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సోమల కల్పన పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభ్యాస దీపికలు అందజేశారు విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు అందించి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులుగా వరలక్ష్మి

### రాజాపేట వాసుకి దక్కిన అరుదైన గౌరవం...

**... రాజపేట జనవరి 7 ప్రభాతవా**



రాజపేట మండల కేంద్రానికి చెందిన మంచాల వరలక్ష్మి జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యురాలుగా నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజపేటకు చెందిన మంచాల వరలక్ష్మి శ్రీనివాస్ కు కీలక బాధ్యతలను అప్పగించడం విశేషం. దశాబ్ద కాలానికి పైగా కల్వకుంట్ల కవితతో కుడి భుజం లా ఉంటూ తన వెంటే ఉద్యమంలో రాజకీయంగా సేవా కార్యక్రమంలో బతుకమ్మ సంబరాల్లో ఇతర కార్యక్రమాల్లో మంచాల వరలక్ష్మి శ్రీనివాస్ పాల్గొనడంతో నమ్మిన బంటు లాగా ఉన్న ఆమెకు కల్వకుంట్ల కవిత సరైన పదవి తో గౌరవించడం పట్ల రాజపేట మండలంలోని అన్ని పార్టీల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ వరలక్ష్మిని అభినందించారు. రాజకీయంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్త్రీ బాలికల సంక్షేమం శ్రీ సాధికారిక పై తన వంతు పాత్ర పోషిస్తానని హామీ ఇచ్చిన మంచాల వరలక్ష్మి తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని పదవికి పూర్తి న్యాయం చేస్తూ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ముందుకు సాగనున్నట్లు ఈ సందర్భంగా ఆమె కవిత కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఈ సందర్భంగా మంచాల వరలక్ష్మి శ్రీనివాస్ ను అభినందిస్తూ తమ వంతు సహాయ సహకారాలు జర్నలిజం ద్వారా అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు

## భూసార పరిరక్షణ గూర్చి విద్యార్థులకు అవగాహ న



**తుర్కపల్లి, జనవరి 7 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్లో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు భూసార పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ సంచాలకులు శాంతి నిర్మల మాట్లాడుతూ భూసార పరీక్షల ప్రాముఖ్యత గూర్చి వివరించినట్లు తెలిపారు ఎంపిక చేయబడ్డ విద్యార్థులకు మట్టి నమూనా తీయడం ,రిజిస్ట్రేషన్ ,శాంపిల్ను ప్రయోగశాలలో విశ్లేషణ చేసి సాయిల్ హెల్త్ కార్డు జనరేట్ చేయడం పై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంబటి శోభారాణి ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి కోసం యువత భాగస్వామ్యం కావాలి



**ఆలేరు, జనవరి 7,ప్రభాతవార్త:**

గ్రామ అభివృద్ధి కోసం యువత భాగస్వామ్యం కావాలని చిలుకు స్వామి నిరోష అన్నారు. బుధవారం ఆలేరు మండలం శారాజుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మొదటి గ్రామసభ సర్పంచ్ కంతి మధు అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి చిలుక స్వామి నిరోష మాట్లాడుతూ. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలంటే సమిష్టి కృషి అవసరమని అన్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. అందులో భాగంగా ప్రతి వార్డులో వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని, పారిశుధ్య పనులు పద్ధతిగా నిర్వహించేందుకు పారిశుధ్య కార్మికులకు షెడ్యూల్ రూపొందించి సోమవారం నుంచి శుక్రవారం వరకు రోజుకు రెండు వార్డుల చొప్పున మోరీలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. గ్రామ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన టాయిలెట్ సదుపాయాలను నిర్మించాలి అని కోరారు. పాఠశాల పూర్వ విద్యార్థులతో స్నేహపూర్వక సంబంధాలు ఏర్పరుచుకుని వారి సహకారంతో పాఠశాల అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి అని అన్నారు.జెండాలు ఏవైనా ఎజెండా మాత్రం ఒకటే గ్రామ అభివృద్ధి అని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్తో పాటు పాలకవర్గ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేస్తే షారాజీపేట గ్రామం అభివృద్ధిలో ముందడుగు వేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## యాదగిరి గుట్ట వార్త

## ట్రాక్మెన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజే త



**ఆలేరు, జనవరి 7, ప్రభాతవార్త :**

సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆలేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో, ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో మృతి చెందిన ట్రాక్మెన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆలేరు సెక్షన్ ఎస్ ఎస్ ఈ/పి.వే యూనిట్ నెంబర్-6లో ట్రాక్మెన్గా విధులు నిర్వహిస్తున్న జి. మధు కుమార్ ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఈ నేపథ్యంలో మజ్దూర్ యూనియన్ ఇన్సూరెన్స్ కింద గతంలో డివిజనల్ రథసారథి కామ్రేడ్ రవీందర్ రూ.50,000/లను తక్షణ ఆర్థిక సహాయంగా కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా, సీసీఎస్ (సి సి ఎస్) సంస్థ నుంచి ఫ్యునరల్ అమోంట్ కింద రూ.10,000/లు అందజేయడంతో పాటు, మధు కుమార్ ఆలేరు సీసీఎస్ సంస్థలో తీసుకున్న మొత్తం రూ.6,03,890/ల రుణాన్ని పూర్తిగా మాఫీ చేశారు. ఈ సందర్భంగా సీసీఎస్ ప్రెసిడెంట్, అసిస్టెంట్ డివిజనల్ సెక్రెటరీ చిలుకు స్వామి సీసీఎస్ సొసైటీ ద్వారా మ్యూచువల్ బెనిఫిట్ ఫండ్ కింద మృతి చెందిన మధు కుమార్ భార్య సునీతకు రూ.4,74,995/లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్రాంచ్ చైర్మెన్, సెక్రెటరీ, సీసీఎస్ డెలిగేట్, డివిజనల్ యూత్ కమిటీ సభ్యులు, ఆలేరు బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా హరీష్

**ఆలేరు, జనవరి 7, ప్రభాతవార్త**



: శంషాబాద్లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఏబీవీపీ 44వ మహాసభల్లో ఆలేరు పట్టణానికి చెందిన యువకిశోరం బల్ల హరీష్ ను ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. బల్ల హరీష్ స్కూల్ విద్యార్థి దశ నుంచే కాలేజీ స్థాయి వరకు ఏబీవీపీలో చురుకుగా పనిచేస్తూ, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి పలు బాధ్యతాయుత పదవులు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఈసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించడంతో ఆలేరు ప్రాంతంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు బందెల సుభాష్, పేరపు ఆనంద్, పాశికంటి సంపత్, మైదం భాస్కర్, కొమ్ము శ్రవణ్, అనిల్తో పాటు పలువురు పూర్వ విద్యార్థి సంఘం నాయకులు బల్ల హరీష్ను ఘనంగా అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో సేవలు అందించాలని ఆకాంక్షించారు

## ఉచిత నట్టాల నివారణ మందుల పంపిణీ



**తుర్కపల్లి, జనవరి 7 ప్రభాత వార్త.**

తుర్కపల్లి మండలం బిలియా నాయక్ తండ లో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలకు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోతు మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్రెల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామంలో 422 మేకలు, గొర్రెలకు మందులను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రాఘవేంద్ర, శంషాద్దీన్, గొర్రెల మేకల పెంపకం దారులు పాల్గొన్నారు

## మట్టి నమూనాలపై స్కూల్ పిల్లలకు అవగాహన కార్యక్రమం

**తిరుమలగిరి జనవరి 7 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్లో విద్యార్థులకు సాయిల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఏవో నాగేశ్వర రావు మోడల్ స్కూల్లో పిల్లలకు సాయిల్ శాంపుల్స్ మట్టి నమూనాలను ఏ విధంగా సేకరించాలి అనేదానిమీద ఓరియంటేషన్ ప్రోగ్రాం ఇవ్వడం జరిగినది సాయిల్ హెల్త్ ప్రోగ్రాం అనేది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేపట్టినటువంటి ఒక ప్రోగ్రాం దీనిలో భాగంగా మన మండలంలో ఒక గవర్నమెంట్ స్కూల్ ఎంపిక చేశారు దాంట్లో భాగంగా మోడల్ స్కూల్ ను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు స్కూల్ పిల్లలకు దీనిపై అవగాహన అవగాహన కల్పించడం జరిగింది మొదటి విడత ఈ స్కూల్లో ఎన్నుకోవడం జరిగిందని



ఆయన చెప్పారు అనంతరం స్కూల్ పిల్లలకు కిడ్స్ సాయిల్ చేయడానికి త్వరలోనే కిడ్స్ ను పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటరెడ్డి ఆ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చలో ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ



**తిరుమలగిరి జనవరి 7 ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో చలో ఇందిరాపార్క్ ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చిన తెలంగాణ ఉద్యమ కళాకారులకు 33 జిల్లాల కళాకారులను ఏకం చేసి తెలంగాణ సాంస్కృతిక సారథిలో వెయ్యి ఉద్యోగాలను సాధించుకునే దిశగా అడుగులు వేయాలని అందరూ కదిలి రావాలని కోరుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ వస్తే మా బతుకులు మారతాయని మా చదువులు వదిలేసి ఉద్యమానికి పూర్తి సమయం ఇచ్చి మా ఆటపాట ధూమ్ దాంతో ప్రజలను చైతన్యపరిచి ఉద్యమం వైపు మళ్ళించి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ముందు వరుసలో నిలిచిన పాత్ర కళాకారులది. నిరుపేద కుటుంబంలో పుట్టి తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేస్తూ పాటలతో ప్రజలను మమేకం చేస్తూ తెలంగాణ రాష్ట్రం వస్తే మా బతుకులు మారుతాయి అని ఎన్నో కలలు కన్నా మేము ఎన్నో కష్టాలు కన్నీళ్లతో బతుకు జీవనాన్ని కొనసాగించాం. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిపిఆర్ఓ నేతృత్వంలో ప్రభుత్వ పథకాలపై ప్రచారం కోసం మన తెలంగాణకు సంబంధించిన పది జిల్లాల్లో సుమారు 3000 మంది కళాకారులకు ఉపాధి కల్పించడం జరిగింది తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వంలో మూడు వేల మందికి కలిగే ఉపాధిని తీసివేసి తెలంగాణ సాంస్కృతిక సారథిని ఏర్పాటు చేసి కేవలం 550 మందికి ఆనాటి చైర్మన్ రసమయి బాలకిషన్ అనుకూలంగా ఉన్నవారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అందరిని సమయము చేస్తూ కళాకారులకు ఉపాధి కల్పించాలని వారు కోరారు దీంట్లో భాగంగా బుధవారం నాడు తిరుమలగిరి అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గిలకత్తుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఛలో ఇందిరపార్క్ కళాకారుల పోరు దీక్ష పోస్టర్ విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పేరాల యాదగిరి సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్ , సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య , బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు , జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి బ్రహ్మం , తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు ముద్దంగుల యాదగిరి , యాకన్న ముదిరాజ్ , తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## మోడల్ స్కూల్ ను సందర్శించిన పానెల్ ఇన్స్పెక్షన్ టీం



**నాగారం డిసెంబర్ 7 ప్రభాతవార్త.**

మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ ను బుధవారం పానెల్ ఇన్స్పెక్షన్ టీం సందర్శించారు ఈ సందర్భంగా పానెల్ ఇన్స్పెక్షన్ టీం కన్వీనర్ సాయి ఈశ్వరి పాఠశాలలోని తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు మధ్యాహ్న భోజనం పథకం అమలు పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు అనంతరం పాఠశాల అభివృద్ధికి కావలసినవి ఉపాధ్యాయులను అడిగి వాటికి సహకరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బల్గురి చంద్ర బాబు పెనాల్టీ మెంబర్స్ సంజీవ్ కుమార్ ప్రసన్నకుమారి అంబేద్కర్ సైదులు రవికుమార్ ఉపాధ్యాయులు రవి కృష్ణ నాగరాజు వీరన్న హసీనా విజయలక్ష్మి ్మ సుమారాణి మహేష్ అశోకు లింగరాజు ఇతరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 07 (ప్రభాత వార్త):**

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని గురుకుల పాఠశాలల్లో 2026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ ప్రవేశాలకు సంబంధించి 5వ తరగతి నందు ఇంటర్మీడియట్ వరకూ ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, భోజనం, వసతి సౌకర్యాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 21వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## అర్వపల్లిలో క్రికెట్ టోర్నమెంట్‌కు సన్నాహాలు

**జాజిరెడ్డిగూడెం, జనవరి 07 (ప్రభాతవార్త)**



అర్వపల్లి గ్రామంలో జరగబోయే క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అర్వపల్లి సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో ఈరోజు క్రికెట్ గ్రౌండ్ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ క్రికెట్ సీనియర్ ప్లేయర్ లింగంపల్లి సైదులు పాల్గొని యువ క్రికెటర్లను ఉత్సాహపరిచారు. అలాగే పలువురు యువ క్రికెటర్లు స్వచ్ఛందంగా పాల్గొని గ్రౌండ్‌ను శుభ్రంగా తయారు చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో క్రీడా సంస్కృతి అభివృద్ధికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## కేరళ డీజీపీని కలిసిన రేఖ బోయలపల్లి

**జాజిరెడ్డిగూడెం, జనవరి 07 (ప్రభాతవార్త):**



కేరళ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ రావాడాను తిరువనంతపురంలోని డీజీపీ కార్యాలయంలో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా సమర్థవంతమైన, నిబద్ధతతో కూడిన పోలీస్ సేవల ద్వారా విశేష గుర్తింపు పొందిన ఆయన సేవలను ఆమె అభినందించారు. కఠిన పరిస్థితుల్లోనూ చట్టపాలన, ప్రజా భద్రత, వృత్తి నైతికతలను కాపాడుతూ ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొంటూ, తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా దేశవ్యాప్తంగా అత్యున్నత స్థాయిలో గౌరవాన్ని సంపాదించడం ప్రతి తెలుగువారికి గర్వకారణమని తెలిపారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఆయన సేవలు మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు.

## క్యాబ్ డ్రైవర్లకు రోడ్డు భద్రతల అవగాహన కార్యక్రమం

**సూర్యాపేట టౌన్, జనవరి 07, ప్రభాతవార్త:**




బుధవారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ, ఆదేశాల మేరకు క్యాబ్ డ్రైవర్లను ఉద్దేశించి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో క్యాబ్ డ్రైవర్లు మరియు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై సాయిరాం మాట్లాడుతూ, క్యాబ్ డ్రైవర్లు రోజూ అనేకమంది ప్రయాణికులను సురక్షి తంగా గమ్యస్థానాలకు చేరవేయాల్సిన బాధ్యత కలిగి ఉంటారని, అందుకే వారు ట్రాఫిక్ నిబంధనలను మరింత కట్టుదిట్టంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాల ఫిట్‌నెస్‌పై శ్రద్ధ వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో క్యాబ్ డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా క్యాబ్ డ్రైవర్లలో బాధ్యతాయుత డ్రైవింగ్ పై చైతన్యం కలిగించడమే లక్ష్ యమని పోలీసులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్యాబ్ డ్రైవర్లు ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు....

# లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి7**

ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ స్కానరు అందించిన నిడమనూరు లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని నిడమనూరు జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం నిడమనూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిడమనూరు హై స్కూల్ కు ప్రింటర్ మరియు స్కానర్ ను డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మధుసూదన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో పోలీస్ స్టేషన్ కు 6 సిమెంట్ బెంచీలు అందజేశారు. నిడమనూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్ది అశోక్ మాట్లాడుతూ గత కొంతకాలంగా అనేక సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు చూరగోన్నారని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలను మన్ననలను పొందాలని అన్నారు. ఈ




కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, చేకూరి హనుమంతరావు, ఎస్పై ఉప్పు సురేష్,అశోక్, బ్రహ్మన్న కొండా శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివ మారయ్య, చేకూరి సూర్యనారాయణ, రాయపాటి పేరయ్య, వెంకటేశ్వర్లు, చేకూరి వంశీ, రాంబాబు, పాంపాటి శ్రీనివాస్, మెరుగు మధు, ప్రభాకర్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు

# శాసనసభలో గొర్ల కాపరుల సమస్యలు చర్చించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో జనవరి 7 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర శాసనసభలో గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంగం జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరిలో నిర్వహిం చిన జిఎంపిఎస్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గొల్ల-కురుమలకు నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేపడతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 660 రోజులు గడిచినా ఆ వాగ్దానాల అమలులో పూర్తిగా విఫలమయ్యిందని విమర్శించారు.జి ఎం పి ఎస్ సంఘం ఐదేళ్లుగా సాగించిన ఉద్యమాల ఫలితంగానే ప్రభుత్వం గొర్రెలు, మేకలకు నట్టల మందుల పంపిణీ ప్రారంభించిందని తెలిపారు. అయినప్పటికీ గొల్ల, కురుమల ప్రధాన




సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదన్నారు.ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నర్సింహ్మ, జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ, ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, సహాయ కార్యదర్శులు కొండె శ్రీశైలం, ఎల్లంల సత్యనారాయణ, కమిటీ సభ్యులు పాక జహంగీర్, నారి వెంకటేష్, బీమగోని బాలరాజు, కడారి కృష్ణ పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో అసంపూర్తి రోడ్డుకు నిరసనగా బీజేపీ రాస్తారోకో



**మోత్కూర్, జనవరి 7 ప్రభాతవార్త:**

బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి రాజన్నగూడెం వరకు గల రోడ్డును గత మూడు నాలుగు సంవత్సరాలుగా పూర్తిచేయకపోవడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ, ఆ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మోత్కూర్ టౌన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రధాన రహదారిగా ఉన్న ఈ మార్గం అధ్వాన్న స్థితిలో ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ టౌన్ అధ్యక్షురాలు చాడా మంజులారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మాజీ రైల్వే బోర్డు మెంబర్ కొనతం నాగార్జున్ రెడ్డి, జిల్లా నాయకులు జితేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము, పోచం సోమయ్య, కాంబోజు మహేందర్, టౌన్ ప్రధాన కార్యదర్శి జినుకల దశరథ్, అన్నపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మరాఠీ విజయలక్ష్మి ్ర, కందుకూరి ప్రకాష్, ఆర్. శ్రీనివాస్, ముత్తినేని తిరుమలేష్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, కోశాధికారి మాదు సోమేశ్వరి, సజ్జన మనోహర్, చేకూరి మల్లేశం, మాసి రెడ్డి, నిలిగొండ మచ్చగిరి, ఎశబోయిన రమణ, బిస్ మధు, టంగుటూరి వెంకన్న, వంగాల శ్రీనివాస్, బద్దం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

**గుండాల, జనవరి 7 ప్రభాతవార్త:**

సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పిలుపునిచ్చారు.గుండాల మండల కేంద్రంలోని హైమావతి ఫంక్షన్ హాల్ నందు సిపిఐ మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆది సాయన్న మాట్లాడుతూ, ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు 55 దేశాల ప్రతినిధులు హాజరుకానుండగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొంటారని తెలిపారు. అందువల్ల మండలంలోని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సూచించారు..1925 డిసెంబర్ 26న స్థాపితమైన సిపిఐ పార్టీ శతజయంతి సందర్భంగా నిర్వహించనున్న ముగింపు బహిరంగ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల కార్యవర్గ సభ్యులు పాల్వాయి దయాకర్ రెడ్డి, కోర్నపసోఫ్, ఉప్పులకొమురయ్య, జి. మోహన్ రెడ్డి, ఏ. మోహన్ రెడ్డి, కన్నెబోయినస్వామి, టి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఘన సన్మానం నిర్వహించారు.

# విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన

**బీబీనగర్, జనవరి 7 ప్రభాతవార్త:**

మండలంలోని కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బుధవారం సి పి ఆర్ ఐ అవగాహన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో గుండెకు సంబంధించిన వ్యాధులు ఎక్కువ కావడం వలన సిపిఆర్ అనేది అత్యవసరమని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి మనిషికి హార్ట్ స్ట్రోక్ రావడం అనేది సాధారణమైపోయిందని అటువంటి పరిస్థితులలో సిపిఆర్ ద్వారా మనిషిని బ్రతికించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మోట కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ సిపిఆర్ చేసే విధానాన్ని తెలియజేస్తూ విద్యార్థులకు ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి జనవరి 7 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కళ్యాణ లక్ష్మి ్ర చెక్కులను పంపిణీ చేశారు తిరుమలగిరి అడ్డగూడూరు మోత్కూర్ నాగారం తుంగతుర్తి అరవపల్లి నూతనకల్ మద్దిరాల మండలాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవానికి అండగా ఉందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని ఆయన సూచించారు గతంలో ఎన్నికల కంటే రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ కార్యనిర్వాహన అధ్యక్షులు జమ్మిలాల్ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్ హత్య పురం సుధాకర్ అబ్బాస్ 9 మండలాల తాసిల్దార్లు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దళితుడు లాజరస్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి

**తుంగతుర్తి. జనవరి 7. ప్రభాతవార్త.**

గ్రామానికి చెందిన దళితుడు జోగునూరి లాజారస్ గత మూడు రోజుల క్రితం గుండె పోటు తో మరణించిన విషయం అందరికి తెలిసిందేనాని, అందుకు కారణమైన వారిని వెంటనే శిక్షి ంచాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లాజరస్ మృతికి కారణమైన భూస్వామ్య కుటుంబానికి చెందిన కేతిరెడ్డి సౌజన్య దేవి , ఆమె కూతుర్లు కలిసి ఎన్నడో 30సంవత్సరాల క్రితం లాజారస్ కుటుంబానికి అమ్మిన భూమిలో రెండేకరాలాభూమికి తప్పుడు పాసుబుక్ సంపాదించి లాజారస్ ను మానసిక వేదనకు గురి చేసినందున గుండెపోటుతో చనిపోవడం జరిగిందనీ అన్నారు. ఎలాంటి విచారణ చేయకుండా రెవిన్యూ అధికారులు ఇచ్చిన తప్పుడు పట్టేదారు పాస్ బుక్ ను వెంటనే రద్దు చేయాలనీ అన్నారు. చనిపోయిన లాజారస్ కుటుంబానికి ప్రభుత్వం తగు న్యాయం చేయాలని అన్నారు. చావుకు కారకులైన సౌజన్య దేవి, ఆమె కూతుర్లపై చట్ట రీత్యా కఠిన చెర్యలు చేపట్టే విధంగా పోలీస్,రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలనీ అన్నారు. సౌజన్య దేవిచర్యలకు మద్దతు పలుకుతున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. అక్రమంగా సౌజన్య దేవి ఆక్రమించుకున్న భూములను ఎవరీ వో వారికే చెందే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రమావత్ దత్తు నాయక్.. జన్మదిన వేడుకలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

**పెద్దవూర, 7 ప్రభాతవార్త.**

పాండన్న కార్యాలయంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి సమక్షంలో రమావత్ దత్తు నాయక్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పాండన్న సమక్షంలో రమావత్ దత్తు నాయక్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నని శాలువాతో ఘనంగా సన్మానించారు. రమావత్ రాజశేఖర్ యూత్ తదనంతరం రమావత్ దత్తు నాయక్ ని శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో రమావత్ దినేష్ నాయక్, రమావత్ రాజశేఖర్ నాయక్, ,స్పోర్ట్స్ రాజశేఖర్, చంద్రశేఖర్ నాయక్ ,రాజ్ కుమార్ నాయక్, అశోక్,, రమావత్ సైదా నాయక్, సురేష్,శివ మల్లెవానికుంట యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్పోర్ట్స్ మీట్

**నేరేడుచర్ల జనవరి 7 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోనిపీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల లో బుధవారం పీఎంశ్రీ, మై భారత్ స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు, వాలీబాల్, కబడ్డీ,కోకో,షటిల్, రన్నింగ్,తగ్గఫర్ తదితర క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు మెడల్స్ షీల్డ్స్ బహుమతులను అందజేశారు, మొదట క్రీడా పోటీలను ప్రారంభించిన పురపాలిక కమిషనర్ ఏ అశోక్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక ధృఢత్వం మానసికోల్లాసానికి వ్యక్తిగత క్రమశిక్షణకు ఎంతో దోహదపడతాయని విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు ఏం సైదులు రషీద్ ఖాన్ జానకి రాములు శౌరి వెంకటేశ్వర్ రావు నరసింహారావు అన్నపూర్ణ మాధవి నాగమణి అర్జున్ వెంకటరెడ్డి భానుమతి బికోజి రామ్మూర్తి బాలు జానయ్య శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు నగేష్ వినోద్ లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## సర్వారంలో స్మశాన వాటికకు పనిముట్లు అందించిన యువత

**గరిడేపల్లి, జనవరి 7, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని సర్వారం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు స్మశాన వాటికలో అవసరమైన పనిముట్లను బుధవారం గ్రామ పంచాయతీకి అందజేశారు. గ్రామంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందుతున్న ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామాల్లో స్మశాన వాటికలో చనిపోయిన వారిని ఖననం చేయటానికి వస్తువులు లేకపోవడంతో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు స్పందించి వాటిని గ్రామ సర్పంచ్ వినోద నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు అందజేశారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన వాటిని గుర్తించి పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

## మనబడి ని అభివృద్ధి పరుద్దాం... పాఠశాల అభివృద్ధికి దోహదపడుదాం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 07**

నార్కెట్పల్లి అద్దంకి జాతీయ రహదారిపై ఉన్నటువంటి నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామం లో పుణ్యక్షేత్రానికి వెళ్లడానికి ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆర్చి వద్ద నిత్యం వేలాది మంది భక్తులు కొబ్బరికాయలు కొని ఆలయానికి వెళ్తూ ఉంటారు కాగా అక్కడ కొబ్బరికాయలు అమ్ముకునే హక్కులను గ్రామపంచాయతీ ద్వారా వేలం పాట ఏర్పాటు చేసి తగిన పాఠశాలకు ఆ హక్కును కేటాయిస్తూ ఉంటారు. ఇది ఇలా ఉండగా ఎల్లారెడ్డి గ్రామ ప్రజలకు, గ్రామపంచాయతీ పాలకవర్గానికి పాలకవర్గంలోని ఒక సభ్యుడు తన మనోభావాలను ఈ విధంగా విజ్ఞప్తి చేస్తున్నారు. కొబ్బరికాయ వేలం పాట 44 లక్షలకు పోవడం జరిగింది,వాస్తవానికి 53 లక్షల పై చిలుకు పోవలసిన కొబ్బరికాయల వేలంపాట, పాటదారులు ఎవరు ముందుకు రాకపోవడంతో 44 లక్షలకు పోయింది. అయితే ఈ 44 లక్షల్లో, అందరికీ జ్ఞానం నేర్పినటువంటి మన పాఠశాలకు పది నుంచి పదిహేను లక్షల రూపాయలు వెచ్చించి, పాఠశాలలో మోలిక సదుపాయాలు కల్పించి, మన పాఠశాల అభివృద్ధి లో ,భాగంగా స్కూల్ గ్రౌండ్ మరియు డైనింగ్ హాల్, మరియు స్కిల్ డెవలప్మెంట్ (కంప్యూటర్ , స్పోకెన్ ఇంగ్లీష్) విషయాలలో మన పాలకవర్గం పెద్దపీట వేయాలని కోరారు.

## దివ్యాంగ క్రీడాకారులకు రిజర్వేషన్లు అమలు చేయాలి

### అంతర్జాతీయ పారా వాలీబాల్ క్రీడాకారుడు అమరారపు సైదులు

**గరిడేపల్లి, జనవరి 07, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని దివ్యాంగుల క్రీడాకారులకు జీవో నెంబర్ 74 ప్రకారం రెండు శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని అంతర్జాతీయ పారా వాలీబాల్ క్రీడాకారుడు అమరారపు సైదులు డిమాండ్ చేశారు. బుధవారం గరిడేపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రూప్-1, 2, 3, 4 మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో జీవో నెంబర్ 74 ప్రకారం దివ్యాంగ క్రీడాకారులకు (పారా స్పోర్ట్స్) కేటాయించాల్సిన 2 రిజర్వేషన్లు ఇప్పటివరకు అమలులోకి రాకపోవడం అన్యాయం అన్నారు. పారా స్పోర్ట్స్ పాలసీ అమలు కాకపోవడం వల్ల అంతర్జాతీయ, జాతీయ,రాష్ట్రస్థాయిల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన అనేక మంది దివ్యాంగ క్రీడాకారులు విద్య,ఉద్యోగ,ఉపాధి, ఆర్థిక రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే



2023 సంవత్సరంలో హైకోర్టు జీవో నెంబర్ 74 ప్రకారం స్పోర్ట్స్ కోటాలో పారా స్పోర్ట్స్ను కూడా చేర్చి 2 రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో అమలు చేయక పోవడం దురదృష్టకరమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ-2025ని ప్రవేశపెట్టి సుమారు ఏడు నెలలు గడిచినా అది ఇంకా కార్యరూపం దాల్చలేదని తెలిపారు. దీంతో టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో విడుదలైన గ్రూప్-1 నోటిఫికేషన్ లో దివ్యాంగ క్రీడాకారులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెంబర్ 74ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని,స్పోర్ట్స్ కోటాలో పారా స్పోర్ట్స్కు 2 రిజర్వేషన్లు తక్షణమే కల్పించాలని,ఇప్పటికే నష్టపోయిన దివ్యాంగ క్రీడాకారుల కు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**హుజూర్ నగర్ క్రైమ్, జనవరి 07, ప్రభాతవార్త:**

వేగంగా గమ్యం చేరాలని ఆరాటపడే ముందు ప్రాణం విలువనీ, తనపై ఆధారపడ్డ కుటుంబ సభ్యుల భవితవ్యాన్ని గురించి ఆలోచించుకోవాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ కోరారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక పాత బస్టాండ్ లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడారు. ఇటీవల అమలులోకి వచ్చిన నూతన చట్టాలలో రోడ్డు ప్రమాద కారకులకు కఠిన శిక్షలు నిర్దేశించబడ్డాయని, రోడ్డు యాక్సిడెంట్ కేసులో ముద్దాయిగా ఉంటే ఆ కఠిన శిక్షలు అనుభవించవలసి ఉంటుందని ఆమె తెలిపారు. వాహనాలు నడుపుతున్నప్పుడు మద్యం సేవించడం , హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం , రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించకపోవడం శిక్షారమని అటువంటి నేరాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె



ప్రయాణికులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు తదితరుల చేత రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, నాగేష్ రాథోడ్, ఉదారి యాదగిరి,శంకర్ నాయక్, పెండెం సాయిరాం గౌడ్, నాగరాజు నాయక్, రామారావు, ఏఎస్ఐ బలరాం రెడ్డి, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మీ గ్రామంలోనే పింఛన్...

### మార్పుకు శ్రీకారం చుట్టిన నూతన సర్పంచ్



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 07** మీ గ్రామంలోనే పింఛన్ ఇస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నార్కట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భరత్ ఆ దిశగా చర్యలు ప్రారంభించారు. మార్పుకు శ్రీకారం చుట్టడమే కాకుండా, గ్రామాభివృద్ధే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నానని నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.నార్కట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చౌట బావి గ్రామ వృద్ధుల దశాబ్దాల కల సాకారమైంది. పింఛన్ డబ్బుల కోసం ఏళ్ల తరబడి పడుతున్న ఇబ్బందులకు సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ స్వస్తి పలికారు.గత కొన్ని దశాబ్దాలుగా పింఛన్ల పంపిణీ కేంద్రం దూరంగా ఉండటం వల్ల వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఆ కష్టాలను స్వయంగా చూసిన సర్పంచ్, వెంటనే స్పందించి గ్రామంలోనే పింఛన్ ఇచ్చేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మా కష్టాలను గుర్తించి, మా ఊరిలోనే పింఛన్ అందేలా చేసిన సర్పంచ్ కి రుణపడి ఉంటాం అంటూ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాను సర్పంచ్ కాకముందు గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను దగ్గరగా చూసానని వాటి పరిష్కార దిశగా ఒక్కొక్కటి అడుగులు వేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## గ్రామ దేవతల ఆలయాల్లో నిత్య దూప దీప నైవేద్యాలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 07** నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో ఇటీవలి పునర్నిర్మించిన కోట మైసమ్మ,కట్ట మైసమ్మ, ముత్యాలమ్మ, మారెమ్మ గుళ్ళలో ప్రతిరోజు దీప దూప నైవేద్యాలు గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నామని ఆలయాల నిర్మాణ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం బొడ్రాయి, గ్రామదేవతల ఆలయాలలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లకు ప్రత్యేక హారతులు, నైవేద్యాలు సమర్పించారు. మొత్తం ఐదుగుళ్లలో నిత్య దూప దీప నైవేద్య కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించాలని నిర్ణయించారు. పట్టణ భక్తులు, మహిళలు ప్రతిరోజు ఆలయాలకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా గ్రామపంచాయతీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు కోరారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ గ్రామదేవతల ఆశీస్సులు అందరికీ కలగాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టామని కమిటీ సభ్యులు తెలిపారు.



## మనబడి ని అభివృద్ధి పరుద్దాం...

### పాఠశాల అభివృద్ధికి దోహదపడుదాం



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 07** నార్కెట్పల్లి అద్దంకి జాతీయ రహదారిపై ఉన్నటువంటి నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామం లో పుణ్యక్షేత్రానికి వెళ్లడానికి ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆర్చి వద్ద నిత్యం వేలాది మంది భక్తులు కొబ్బరికాయలు కొని ఆలయానికి వెళ్తూ ఉంటారు కాగా అక్కడ కొబ్బరికాయలు అమ్ముకునే హక్కులను గ్రామపంచాయతీ ద్వారా వేలం పాట ఏర్పాటు చేసి తగిన పాఠశాలకు ఆ హక్కును కేటాయిస్తూ ఉంటారు. ఇది ఇలా ఉండగా ఎల్లారెడ్డి గ్రామ ప్రజలకు, గ్రామపంచాయతీ పాలకవర్గానికి పాలకవర్గంలోని ఒక సభ్యుడు తన మనోభావాలను ఈ విధంగా విజ్ఞప్తి చేస్తున్నారు. కొబ్బరికాయ వేలం పాట 44 లక్షలకు పోవడం జరిగింది,వాస్తవానికి 53 లక్షల పై చిలుకు పోవలసిన కొబ్బరికాయల వేలంపాట, పాటదారులు ఎవరు ముందుకు రాకపోవడంతో 44 లక్షలకు పోయింది. అయితే ఈ 44 లక్షల్లో, అందరికీ జ్ఞానం నేర్పినటువంటి మన పాఠశాలకు పది నుంచి పదిహేను లక్షల రూపాయలు వెచ్చించి, పాఠశాలలో మోలిక సదుపాయాలు కల్పించి, మన పాఠశాల అభివృద్ధి లో ,భాగంగా స్కూల్ గ్రౌండ్ మరియు డైనింగ్ హాల్, మరియు స్కిల్ డెవలప్మెంట్ (కంప్యూటర్ , స్పోకెన్ ఇంగ్లీష్) విషయాలలో మన పాలకవర్గం పెద్దపీట వేయాలని కోరారు.

# ఆర్ డి ఆర్ ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ ద్వారా నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి జనవరి 7 ప్రభాతవార్త**

ఆర్ డి ఆర్ ఎస్ ఆర్ ఎస్ పి పేస్టు టు కెనాల్కు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు బుధవారం నాడు నీటిని విడుదల చేశారు జనగామ జిల్లా కొడకండ్ల మండలం బయ్యారం వాగు వద్ద నీటిని సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గానికి నీటిని విడుదల చేశారు ఈ నీరు సూర్యాపేట కోదాడ నియోజకవర్గాలకు చేరుతాయని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ డి ఆర్ ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్కు 5వ సారి నీటిని విడుదల చేశామని ఆయన చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటూ ప్రజల కొరకే పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ అని గుర్తు చేశారు ఆనాడు ప్రత్యేక తెలంగాణ కోసం ఎన్ని పోరాటాలు చేసినా ఏమి కాలేదని సోనియా గాంధీ దయతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు అలాంటి కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ అండగా ఉండాలని ఆయన కోరారు ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా అండగా ఉండాలని ఆయన చెప్పారు కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని అదేగాక 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కే గ్యాస్ తో పాటు ప్రతి పేదవానికి కడుపునిండా అన్నం పెట్టడానికి సన్న బియ్యం ప్రతి పేదవానికి రేషన్ కార్డు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు గత పాలకులు ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ అని ఆయన అన్నారు ప్రతి నిరుపేదలకు ఇల్లుకు 5 లక్షల రూపాయల చొప్పున ఇచ్చామని ఆయన అన్నారు. అడ్డగూడూరు మండలానికి ఐటీ పార్కు శంకుస్థాపన చేశామన్నారు. తుంగతుర్తికి ఐటిసి మరియు పనిగిరిని టూరిజం గా ఏర్పాటు చేయడం కొరకు ఆదేశించామన్నారు రైతు క్షేమంగా ఉంటే రాష్ట్రం క్షేమంగా ఉంటుందని ఆయన చెప్పారు గతంలో సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులే గెలిచారని రాబోయే ఎలక్షన్లలో పార్టీ గుర్తుతో ఉండే ఎన్నికలు కాబట్టి ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ నీటి విడుదల ఏడవ తారీకు నుండి 14 వ తారీకు వరకు



వారాబంది చొప్పున విడుదల చేస్తారని ఆయన అన్నారు దీంతో భాగంగా మార్చి 30 వ తారీఖు వరకు వారాబంధి చొప్పున నీటిని విడుదల చేస్తానని ఆయన అన్నారు బుధవారం నాడు 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని రానున్న వారం రోజులలో 1600 క్యూసెక్కుల నీరు విడుదలవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ నెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆండాలు కొడకండ్ల గ్రామ సర్పంచ్ మమత ఈ ఈ సత్యనారాయణ డి ఈ ఈ నవీన్ జేఈ చందు కాంగ్రెస్ కార్యనిర్వాలా అధ్యక్షులు జమిలాల్ తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ కందుకూరి లక్ష్మయ్య పత్తేపురం సుధాకర్ నూతన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కోసం కృషి

**శిక్షణ పొందుతున్న ఏ టి సి విద్యార్థులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖాముఖి.**



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త**

:యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశం కల్పించేందుకు కృషిలో భాగంగా ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసిందని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హుజూర్నగర్ పట్ట ణంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన అడ్వా న్స్ టెక్నాలజీ సెంటర్, ఐటిఐ కళాశాల నిర్మాణ పనుల పురోగతిని బుధ వారం మంత్రి నలమాద ఉత్తమ్ కుమా ర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో పర్యవేక్షి ంచి విద్యా ర్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సంద ర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏటీ సీ ద్వారా అందించే శిక్షణలో ఆటోమేషన్, రోబోటిక్స్, ఇంజ నీరింగ్ డిజైన్ టెక్నీషియన్, 3దీ లెజర్ ప్రింటింగ్, మ్యాన్ ఫ్యాక్చ రింగ్ ప్రాసె సింగ్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, సి ఎన్ సి మిషన్ టెక్నీ షియన్ లాంటి ఆధునిక కోర్సులు ఉన్నాయని 202526 విద్య సంవత్సరం లో 172 మంది విద్యా ర్థులు శిక్షణ తీసుకుంటు న్నారని వారందరికీ నైపు ణ్యాలు నేర్పించి ఉద్యోగ అవకాశా లు కల్పించేలా అధ్యా పకు లు చర్యలు తీసుకోవాలని సూచించా రు. అనంతరం విద్యార్థులై న రోబోటిక్స్ లో శిక్షణ తీసుకుంటున్న లింగగిరి గ్రామానికి చెందిన శ్రీలత, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసె సింగ్ లో శిక్షణ తీసుకుంటున్న రాయిని గూడెం కి చెందిన ఉషారాణి, శ్రావణిలతో మాట్లాడారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో శిక్షణ తీసుకుంటున్న ప్రతి విద్యా ర్థికి శిక్షణ పూర్తయిన తర్వాత ఉద్యోగం కల్పిం చేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో త్రాగునీటి వసతి, టాయి లెట్స్ ఏర్పాటు, రవాణా సదుపాయం మౌలిక సదు పాయాలు కల్పిం చేందుకు వెంటనే నిధులు మంజూరు చేస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సంద ర్భం గా ప్రకటించారు. అనంత రం 6 కోట్ల రూపాయలతో నిర్మి స్తున్న ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి నాణ్యత పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేసి , జూన్ వరకు తరగతి గదులు నిర్వహించేలా పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, హౌసింగ్ ఎండి విపి గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, ఎస్పి కే నర సింహా, ఏటీసీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ రెడ్డి, అధ్యాపకులు, సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ మృతికి డాక్టర్ల నిరక్ష్యం కారణం

**సూర్యాపేట టౌన్ ప్రభాతవార్త**



ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి నందు ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రికార్డుల పరిశీలన మరియు హాస్పటల్ సూపర్డెంట్ ను కలిసి హాస్పటల్లో గత నవంబరు 15వ తేదీన కర్ల రాజేష్ కు జరిగిన వైద్యం ఏ విధంగా జరిగిందని డాక్టర్లతో చర్చించి ఎవరి వల్ల నిరక్ష ్యం జరిగిందో పూర్తి దర్యాప్తు చేయాలని నిరక్ష ్యం వహించిన వారిపైన చట్టరీత్యా చర్య తీసుకోవాలని పేద వర్గాలకు వైద్యం కానీ చట్టం కానీ సమానంగా ఉండే పరిస్థితి లేదని దళిత మాదిగ యువకుడు కర్ల రాజేష్ మృతి ముమ్మాటికి పోలీసుల చిత్రహింసలు డాక్టర్ల నిరక్ష ్యమ్లేనని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటివరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎలాంటి స్పందనలేదని బాధ్యత వహించి కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఆ నియోజకవర్గంలో మాదిగల సత్తా ఏంటో చూడబోతారని మొదటి ముద్దాయిన చిలుకూరి ఎస్ఐ సురేష్ రెడ్డి ని డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ యాతాకుల రాజన్న మాదిగ, చింత వినయ్ మాదిగ. మాదిగ లాయర్ల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దప్పుకు మల్లయ్య మాదిగ, మందుల శ్రీనివాస్ మాదిగ, నాయకులు బోడ సునీల్ మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, ములకలపల్లి రవి మాదిగ, మేడి కృష్ణ మాదిగ, ములకలపల్లి మల్లేష్ మాదిగ, కనకయ్య, దాసరి వెంకన్న, కొండేటి గోపి ,దైద శ్రీనివాసు మాదిగ చెరుకుపల్లి కిరణ్ కుమార్ మాదిగ పరిదల సోమయ్య మొండికత్తి గోపిచంద్ మనోజ్ కుమార్ మాదిగ, ములుగురి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్

**బీబీనగర్, జనవరి 7 ప్రభాతవార్త:**



రాజకీయ పదవులకు న్యాయం చేయడమే కాకుండా, సామాజిక బాధ్యత తెలిసిన వ్యక్తిగా మానవత్వాన్ని చాటుకున్న కొండమడుగు గ్రామ ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్. గ్రామంలో గత కొంతకాలంగా తిరుగుతున్న మహిళలను గుర్తించిన ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ తోటి వార్డు సభ్యులు కడెం వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ మండలం అధ్యక్షులు దేశం విజయ్ గౌడ్ తో కలిసి గ్రామపంచాయతీ సిబ్బంది పోలీస్ సహకారంతో ఆ మహిళకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ఇవ్వాలని భావించి, చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాథ శరణాలయంలో చేర్పించేందుకు ఆ మహిళను తీసుకొని వెళ్లి అనాథ ఆశ్రమంలో చేర్పించారు. ఆశ్రమంలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆశ్రమంలో చేర్చుకున్నారు. ఈ ఈ సందర్భంగా అమ్మ నాన్న అనాథ ఆశ్రమం చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలిపారు. తొందరలోనే పూర్తి ఆరోగ్యంగా కోల్కొని తన కుటుంబంతో సాధారణ జీవితం గడపాలని కోరుతున్నట్లు తెలిపారు.

## గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి యధాతథం

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



: నేడు నిర్వహించే (గురువారం) ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమాలు యధా తథంగా కొనసాగ ుతాయని జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధ వారం ఒక ప్రక టనలో తెలిపి ారు. ఈ సం దర్భంగా జిల్లాలోని ప్రజలు గమనించి, తమ సమస్యలు , ఫిర్యాదులను తెలియజేయడానికి గురువారం రోజున కలెక్టరేట్‌కు వచ్చి ప్రత్యేక గ్రీవెన్స్‌లో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు.

## టీ తాగుతూ కార్యకర్తలతో ముచ్చటించిన కేటీఆర్

**మోతె, జనవరి 7 ప్రభాత వార్త.**



.ఖమ్మం జిల్లాలో పర్యటనలో భాగంగా మండల పరిధిలోని మామిళ్లగూడెం టోల్ ప్లాజా వద్ద బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాసేపు ఆగారు. ఈ సందర్భంగా టీ స్టాల్ వద్ద టీ తాగుతూ పార్టీ కార్యకర్తలతో ముచ్చటించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలువురు అభిమానులతో కలిసి సెల్ఫీలు దిగారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణానికి రావాలని ప్రభుత్వ విప్ బీర్లకు ఆహ్వానం

రాజాపేట జనవరి 7 ప్రభాతవా



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీ గోదా రంగనాథుల తిరు కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని బుధవారం దేవస్థాన కమిటి ఆహ్వానించారు. ఈనెల 14వ తేదీ బుధవారం రోజున సకుటుంబ సపరివార సమేతంగా విచ్చేసి శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వైస్ ఛైర్మన్ రాచకొండ స్వామి తాజమాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్ తాజమాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య ఉప్పల రమేష్ కటకం గణేష్ రాసురి నర్సయ్య గోలి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

## అక్రమ క్రషర్‌పై ఫిర్యాదు ...



రాజాపేట, జనవరి 7 ప్రభాతవార్త:

రాజపేట మండలం చల్లూరు గ్రామ వాతావరణాన్ని దెబ్బతీస్తున్న అక్రమ క్రషర్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు పోరాటానికి సిద్ధమయ్యారు. చల్లూరు గ్రామ యువకులు బుధవారం నిర్వహించిన గ్రామ సభలో అక్రమ క్రషర్ కంపెనీ వ్యవహారాలను కొత్త పాలకవర్గం దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలోని సర్వే నంబర్ 322/4లో శ్రీని డెవలపర్స్ అనే సంస్థ అక్రమంగా కంకర క్రషర్‌ను నడిపిస్తోందని, సరైన అనమతులు లేకుండానే నడుస్తున్న ఈ సంస్థపై చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు కొత్త పాలక వర్గాన్ని కోరారు. గ్రామ సర్పంచ్ బీమగాని రూపబాలనర్సయ్యతో పాటు కార్యదర్శి, ఉప సర్పంచ్ బొంత సుధాకర్, వార్డ్ మెంబర్లకు ఆధారాలతో కూడిన ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. సదరు సంస్థ నుంచి నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులను వసూలు చేయాలని పేర్కొన్నారు. యువకుల ఫిర్యాదుకు సానుకూలంగా స్పందించిన కొత్త పాలక వర్గం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని, తమకు కాస్త సమయం ఇవ్వాలని కోరారు. గ్రామ పంచాయితీ నుంచి సదరు క్రషర్ కంపెనీకి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ అక్రమ క్రషర్ వ్యవహారాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గుంటి కృష్ణ, గంగు రాజిరెడ్డి, గణపురం శ్రీకాంత్, బడే రాజు, స్వామి, బైకని కనకయ్య, మహేశ్వరం సుధాకర్, మీరాతో పాటు సీనియర్ నాయకులు మాటూరి శ్రీనివాస్, సామల రమేశ్, బింగి శ్రీనివాస్, ముగిగడప కనకయ్య, శాగ నవీన్, ఉప్పల శివ, సామల వినోద్, సట్ట విజయ్, మునిగడప శ్రీకాంత్, బొడ్డు సురేశ్, ఆముదాల అజయ్, పాల్గొన్నారు.

## తల్లాడ సర్పంచ్‌ను సన్మానించిన కేటీఆర్



తల్లాడ, జనవరి 07, ప్రభాతవార్త

తల్లాడ సర్పం చ్‌గా ఎన్నికైన పెరిక నాగేశ్వ రరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మీరెడ్డి, అన్నారు గూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకరరావులను బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు. తల్లాడ, అన్నారుగూడెంల నుండి విజయం సాధించిన సర్పంచ్‌లను కేటీఆర్‌కు పరిచయం చేసి సన్మానం చేయించారు.

## ఘనంగా ఆత్మీయ సమ్మేళనం..



ఆలేరు, జనవరి 7,ప్రభాతవార్త:

ఆలేరు పట్టణ కేంద్రంలో బుధవారం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఒకే ఇంటి పేరుతో ఉన్న గార కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి భువనగిరి, కామారెడ్డి, ఆలేరు, గుడివాడ, కొలనుపాక, పటేల్ గూడెం, ప్రాంతాల నుండి గ్యార కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యన హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్యార కుటుంబానికి చెందిన వివిధ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, అలాగే ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ పోశెట్టి, గ్యార నరేష్, సిద్దిపేటకు చెందిన గ్యార మహేష్, గ్యార కుమారస్వామి పటేల్ గూడెం సర్పంచ్, గ్యార కవిత-సంపత్ కుమార్ సాయిగూడెం సర్పంచ్, గ్యార మనీష-వెంకటేష్ మత్త అనంతారం ఉపసర్పంచ్, సింగర్ గ్యార యాకన్నా, గ్యార బాలచందర్, తిరుపతి, సురేష్, సంతోష్, చంద్రం, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో ఉత్సాహంగా మొదటి గ్రామసభల నిర్వహణ..



రాజాపేట, జనవరి 7 ప్రభాతవార్త

రాజాపేట మండలంలోని పలు గ్రామాలలో సర్పంచుల అధ్యక్షతన రెండు సంవత్సరాల తర్వాత గ్రామసభలు పండుగ వాతావరణం లో ఉత్సాహంగా జరిగాయి. రాజపేట బసంతాపురం కొత్తజాల కుర్రారం, నర్సాపురం తదితర గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. రాజాపేట లో కోయ మధు, బసంతాపురంలో మెందు రత్నమాల సత్తిరెడ్డి, కొత్త జాలలో ఠాగూర్ లావణ్య ధర్మేందర్ సింగ్, పారుపల్లిలో మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, నర్సాపురంలో ఏమ్మ శిరీష నాగరాజు, కుర్రారం లో బొడ్డు భాస్కర్ ల అధ్యక్షతన గ్రామసభలు జరగగా పారుపల్లిలో దాత క్యాన్ల పంపిణీ చేశారు. నర్సాపురంలో మురికి కాలువలను శుభ్రం చేశారు. రాజపేట సర్పంచి కోయ మధు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను కలిసి సత్కారం చేసి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు బసంతాపురంలో కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు మెందు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకునేందుకు ఐక్యంగా ఉండాలని కోరారు. రాజపేటలో సర్పంచి కోయ మధు ఉపసర్పంచి నమిల కేదారి గౌడ్ వార్డు సభ్యులను పలువురు శాలువాలతో సత్కరించారు.

## ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా సాయి కుమార్



తుర్కపల్లి ,జనవరి 7 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా గొల్లగూడెం గ్రామ ఉపసర్పంచ్ బబ్బూరి సాయికుమార్ ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఇస్లావత్ లోక్య నాయక్ నాగాయపల్లి, వంగరి ప్రసాద్ రుస్తాపురం, ప్రధాన కార్యదర్శిగా నాగాయపల్లి శ్రీరాములు ఇబ్రహీంపురం, కార్యదర్శిగా లాహోరి సుమన్ రాంపూర్, కోశాధికారిగా తాడికొండ నరసింహులు వీరారెడ్డిపల్లి, సహాయ కార్యదర్శిలు గుగులోతు ఇస్మాయిల్ బిలియా తండ, కొండబోయిన శ్రీశైలం గోపాలపురం, రావుల లతా మహేష్ పల్లె పహాడ్ లను ఎన్నుకున్నారు

## గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి



తుర్కపల్లి, జనవరి 7 ప్రభాత వార్త

గ్రామాల అభివృద్ధికి ప్రజలు అధికారులు సహకరించాలని సర్పంచులు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా చివరి రోజు ముగింపు సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అందుకు అధికారులు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, పాల్గొన్నారు

## మాజీ కార్పొరేటర్ అంజయ్య సన్మానం



రాజాపేట, జనవరి 7 ప్రభాతవా

ర్తాజపేట మండలం బొందుగుల సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య ఉపసర్పంచ్ ఆబిద్, పాలకవర్గాన్ని మీర్పేట మాజీ కార్పొరేటర్ గొల్లూర్ అంజయ్య బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ మండల జలసాధనా సమితి అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్ మాజీ మార్కెట్ డైరెక్టర్ గుర్రం నరసింహులు మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ మాజీ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ నాగరాజు సిద్దులు విప్ప వెంకన్న స్వామి అశోక్ పాల్గొన్నారు.

## రాజపేటలో అవగాహన నిర్వహించిన పోలీసులు




రాజపేట జనవరి 7 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రాజపేట లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు పర్యవేక్షణలో అవగాహన కార్యక్రమాన్ని రాజపేట పోలీసులు నిర్వహించారు. యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డ్రగ్స్ నిర్మూలన, సైబర్ క్రైమ్, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, చిన్నారులు మహిళల పట్ల నేరాలు తదితర అంశాలపై పోలీసులు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, మండల కాంగ్రెస్ నాయకులు రేగు సిద్ధులు, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు.

## సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే

నడిగూడెం, జనవరి 7, ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఎన్ఎస్పి ఉద్యోగి కొరట్ల తిరపయ్య మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం నడిగూడెంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, వార్డు సభ్యులు కాసాని శైలజ సతీష్, పోలేబోయిన విజయ నాగరాజు, మాజీ సర్పంచ్ దున్న సుధాకర్, బొల్లం శ్రీనివాస్, దాసరి శీను, షేక్ మోలానా, శ్రీరాముల శేషు, ఎస్కే జలీల్, మేకల వీరబాబు, జలగం శివకృష్ణ బడుగుల వెంకటేష్, దున్న ప్రవీణ్, దున్న రవి, గుంజ వీరబాబు, బడేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.